File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

VISALAANDHRA VIJAYAWADA-4. Phone 376

* * * Regd No. H- 203

విశాలాంధ్ర

30/822

'విశాలాంధ్ర' చందా వివరాలు

	వీటింటద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

సంపుటి 14 సంచిక 196] విజయవాడ • 1-10-1964 గురువారం [4 పేజీలు 7 పై

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మాలెపిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పార్మసీ మార్కాపురం. కర్నూలు జిల్లా.

మాచర్ల జలమయం: 320 మంది మరణం

బుడమేరు వరద తగ్గుముఖం; వాల్తేరు రైల్వేలైన్‌పై రాకపోకలు మళ్లీ ప్రారంభం

వచ్చే 24 గంటల్లో కృష్ణ వరదమట్టం పెరగగలదని హెచ్చరిక

విజయవాడ సెప్టెంబరు 30

ఈనెల 27 రాత్రినుండి ఎడతెరిపి లేకుండా కురిసినకుంభవృష్టి మూలంగా కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలలో బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాల్వ, రామిలేరుపొంగి లక్షలాది ఎకరాల సస్యం నీటిలో మునిగిపోయింది కొల్లేటిపాంతంలో 50 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. విజయవాడలోని అజిత్‌నగర్‌లో ఇప్పటి కందిన వార్త లనుబట్టి నలుగురు చనిపోయారు. పదిమంది జాడ తెలియడంలేదు 200 ఇళ్ళు కూలి పోయాయి. మేకలు, గేదెలు మొదలగు పశువులు కూడా నష్టమయ్యాయి. అధిక వర్షాలవల్ల మంగళగిరి ప్రాంతంలో కూడా పదివేల ఎకరాలు నీట మునిగింది.

నిన్నరాత్రినుండి వర్షం ఆగిపోయింది బుడమేటిలో వరదతగ్గు ముఖం పట్టింది కృష్ణలో ప్రస్తుతం నీటిమట్టం తక్కువగాఉన్నా వచ్చే 24 గంటలలో కృష్ణ నీటిమట్టం మళ్ళి పెరగగలదని కర్నూలునుండి హెచ్చరిక వచ్చినట్లు అధికారులు తెలియజేశారు

బుడమేరు వరద నివారణ పథకంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

కృష్ణా - ప. గోదావరి జిల్లాల కెంతో నష్టం కల్గిస్తూందని శ్రీ పిల్లలమర్రి విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 29

"బుడమేరు వరద నివారణ పథకాన్ని అమలు జరపడంలో ప్రభుత్వం విఫలమైంది కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు యిది పెద్ద ప్రమాదాన్ని తెచ్చి పెట్టింది" అంటూ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు యీ రోజు ఒక పత్రికా ప్రకటన చేశారు

అయన నేడు బుడమేటి వరద ముంపుకు గురైన విజయవాడ వెలుపలి ప్రాంతాలనూ పట్టణంలోని అనేక పేటలనూ చూచి వచ్చారు

అయన ప్రకటనలో యీ క్రింది విధంగా వుంది.

విజయవాడ పట్టణం నలుప్రాంతాలనూ, దాలా పరిసర గ్రామాలనూ వరద నీరు ముంచెత్తుతూవుంది. విజయవాడలోని అజిత్ నగర్ వంటి పేటలు అసు మొదలు తొమ్మిది అడుగుల నీటిలోవున్నవి వసినిల్లలనూ అడవారినీ వృద్ధుల్నీ రక్షిత ప్రాంతాలకు చేర వేయడం కష్టంగా వుంది వారి కొంపా గోడు అంతా వరదపాలైంది సుమారు రెండువేల మంది ఇండ్ల కప్పులు మీద ప్రాణాలు అరచేత పెట్టుకొని వున్నారు

ఆర్ టి సి కాలనీ పరిసర ప్రాంతంలో కూడా అరడుగుల లోతున నీరున్నది

ఈ పేటలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినవారి కెలాంటిసౌకర్యాలులేవు

కృష్ణలంకలో నది నీరు యిండ్లలోకి వచ్చింది ప్రజలను యితర స్థలాలకు తరలించారు అయితే వారిలో చాలా మందికి నిన్న రాత్రినుండి తిండి తిప్పలు యేమీ లేవు

బుడమేరు బీభత్సం

బుడమేరు మునుపెన్నడూ లేనంత పెద్ద పెట్టున పొంగింది ఈయేటి వరద ప్రమాద

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడ, సెప్టెంబరు 30

మాచర్లవద్ద చెరువు తెగి. వరద ముంపువల్ల 320 మంది ప్రజలు దుర్మరణం పాలయ్యారు.

నాగార్జునసాగర్‌వద్ద బ్రిడ్జి ఒకటి కూలిపోయింది.

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టరు విచారకరమైన ఈ వార్తను నేటి సాయంత్రం ప్రకటించారు.

అనంతపురం జిల్లాకు 1000 టన్నుల జొన్నలు 500 టన్నుల బియ్యం

గుంతకల్లులో స్థానిక కమ్యూనిస్టు శాసనసభ్యునికి ఆహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి హామీ

(విశాలాంధ్ర విశేషకరి)

గుంతకల్లు, సెప్టెంబరు 29

అనంతపురంజిల్లాకు అక్టోబరునెల్లో 1000 టన్నులజొన్నలూ, 500 లేక 600 టన్నుల బియ్యం సరఫరా చేస్తామని ఆహారశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ వి కె. ఆదినారాయణరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి కె. పకీరప్పగార్లతో ముచ్చటిస్తూ తెలిపారు

ఆహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడకు రాగానే, శ్రీ వి. కె ఆదినారాయణరెడ్డి పకీరప్పగార్లు మంత్రిగారిని కలుసుకొని గుంతకల్లులోని పరిస్థితిని వివరించారు.

గుంతకల్లుకు ఆహార పదార్థాలను సత్వరంగా సరఫరాచేసే విషయం ఆహార మంత్రి స్థానిక అధికారులతో చర్చించారు

జొన్నల దొంగ రవాణా

అనంతపురం జిల్లానుంది జొన్నలను దొంగచాటుగా వ్యాపారులు మైసూరుకు తరలిస్తున్నారనీ, ప్రభుత్వం సరఫరా చేస్తున్న గోధుమ బియ్యంలో హైచ్చుభాగం చీకటి బజారులోకి వెడుతున్నదని శ్రీ ఆదినారాయణ రెడ్డి, పకీరప్పగార్లు ఆహారమంత్రికి వివరించారు

ప్రజలు ఆసంతృప్తితో మండిపోతున్నారు వెంటనే ఆహార పదార్థాలు తగినంతగా సరఫరా కాకపోయినా, దొంగనిల్వలు బయటకు లాగకపోయినా, ప్రజలలో అసంతృప్తి మరింత అధికం కావచ్చు పరిస్థితి చేయిదాటిపోవచ్చు. గుత్తి పట్టణంలోను, జిల్లాలోని ఇతర పట్టణాలలోను ఈ ఎర్పాటు ఇలాగేవుంది.

ఏరోజునైనా ప్రజలు సహనం కోల్పోయి హింసాపద్ధతికి ఉపక్రమించే ప్రమాదం లేక పోలేదని ప్రజానాయకులిద్దరు ఆహార మంత్రిని హెచ్చరించారు.

అనంతరం జిల్లాకు అక్టోబరునెలలో 1000 టన్నుల జొన్నలు, 500 లేక 600 టన్నుల బియ్యం సరఫరా అయ్యేటట్టు ప్రభుత్వం చూస్తుందని ఆహారమంత్రి ప్రజా ప్రతినిధులకు హామీ నిచ్చారు.

పశ్చిమగోదావరి, నెల్లూరు జిల్లాలలోని బియ్యం వ్యాపారులద్వారా బియ్యం సరఫరా చేయించగలమని మంత్రిగారు వాగ్దానం చేశారు.

అనంతపురంజిల్లాలోని వర్మిట్ హోల్డర్లవద్ద నుంచి కంట్రోలు రేట్లకు మించిన హెచ్చు ధరకు పశ్చిమ గోదావరి నెల్లూరుజిల్లాలలోని బియ్యపు వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారని, అందుచేత వర్మిట్ హోల్డర్లు రిక్త హస్తాంతో తిరిగి వస్తున్నారని ఆహారమంత్రి దృష్టికితేగా వర్మిట్ హోల్డర్ వెంట వల్లయి ఆఫీసరును పంపిస్తానని మంత్రి తెలిపారు.

గుంతకల్‌లోని సెంట్రల్ గోదాము నుంచి కోటాలు తీసుకోవడానికి వెళ్ళిన వ్యాపారస్తుల వద్ద గోదాము అధికారులు బస్తా 1 కి ఒకటి రెండురూపాయలుపారితోషికంకోరుతున్నారన్న విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా తాను ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోగలనని మంత్రి వాగ్దానం చేశారు.

మైసూరు రాష్ట్రానికి దొంగచాటుగా జొన్నలు రవాణా చేయడ నివారించడానికి చాకిలను ఏర్పాటు చేస్తామని వాడ గుంతకల్లు గుత్తి పట్టణాలకు వెంటనే ఆహార పదార్థాలను సరఫరా చేస్తామని దొంగ నిల్వలను బయటకు లాగుతామని ఆహార మంత్రి శ్రీ ఆదినారాయణరెడ్డిగారికి వాగ్దానం చేశారు.

పాఠకులకు మనవి

వరదవీరత్వంతో విజయవాడకు టెలిఫోన్, టెలిగ్రాము సంబంధాలకు అంతరాయం ఏర్పడటంవల్ల టెలిప్రింటర్లు కూడా సరిగా పనిచేయలేదు అందుచేత వార్తలుసక్రమంగా యివ్వలేక పోయాం. పాఠకులు గమనింప ప్రార్థన.

—సంపాదకవర్గం.

వరద బాధితులకు దాతల చేయూత

విజయవాడ, సెప్టెంబరు 30

గతరాత్రి, అజిత్‌నగర్ వరద బాధితులకు విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ వారు 3,000 లకు పైగా ఆహారం పొట్లాలను అధికారుల ద్వారా సరఫరా చేశారు. పట్టణ కమ్యూనిస్టు కమిటీ తరపున అరటిపండ్లు పంచారు. గవర్నర్‌పేట హైస్కూలులో తలదాచుకుంటూన్నవారికి శ్రీయుతులు కూచంపూడి సత్యనారాయణగారు నూడిల్ రూపాయల విలువగల నిత్యం నిన్న పంచారు ఈ రోజు శ్రీ బోయపాటి మాదవరావుగారు, దేవు శ్రీ వీరభూదనేని సుబ్బారావు అండ్ బ్రదర్స్‌వారు నిత్యం సరఫరా చేయటానికి అంగీకరించారు.

ఎనికేపాడు గ్రామంలోని వరదబాధితులందరికి యీరోజు శ్రీ వీరమాదనేని సుబ్బారావు అండ్ బ్రదర్స్‌వారు సుమారు 1000 మందికి భోజనం ఏర్పాట్లుచేసినారు. పట్టణంలోని వరద బాధితుల సహాయార్థం రు 100 లు ఇచ్చారు అజంతా హోటలు ప్రొప్రయిటరు శ్రీ మొవ్వ వెంకటేశ్వరరావుగారు ఒక బస్తా నిత్యమునకు గాను రు70లు విరాళంగాఇచ్చారు. ఈ సహాయ కార్యక్రమం సమాలు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు శాసనసభ ప్రతి పక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు శ్రీ తురిసాని వెంకటరత్నం, శ్రీ వెల్లంకి సుబ్బారావు, శ్రీ బెల్లపు శ్రీరాములుగార్లు ప్రారంభించారు.

వరద బాధితులకు వైద్య సహాయం

గవర్నరుపేట హైస్కూలులో తలదాచుకుంటున్న పేదలకు నిన్న డాక్టర్ యస్ సత్యనారాయణగారు వైద్య సహాయం చేశారు.

కృష్ణలంక కరకట్టకు రక్షణ ఏర్పాట్లు

కృష్ణ వరద మూలంగా కృష్ణలంకకు మరింతప్రమాదం రాగలదన్న అనుమానంతో పి. డబ్ల్యు డి. అధికారులు, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ తలపాని వెంకటరత్నం యార్లగడ్డ సుబ్బారావు గార్ల నాయకత్వాన యువకులు మునిసిపల్ అధికారులు స్మశానం ప్రక్కనే వున్న కరకట్టకు సిమెంటుసంచులు చెట్లకొమ్మలు పెట్టి మట్టిపోస్తూ బలపరిచారు.

అర్. టి సి. కార్మికుల అవస్థలు

ఆర్.టి సి లేదు కాలనీలో వరదకుగురై సర్వస్వం పోగొట్టుకొని బయటపడ్డ ఆర్.టి సి ఉద్యోగులు, కార్మికులు దాల దీనావస్థలో వున్నందున వారికందరికి ఒక్కొక్కరికి రు 100లు తక్షిణంయిచ్చిఆర్థికంగా తోడ్పడవలసిందిగా ఛీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారికి ఎ పి యస్ ఆర్. టి సి ఎంప్లాయీస్‌యూనియన్ కృష్ణా బ్రాంచి కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావుగారు టెలిగ్రాం పంపారు

ఈ విషయాన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శికి కూడ తెలియ చేశారు.

లేదు కాలనీనుండి ఇతర ప్రాంతాల నుండి వరదవల్ల భాధిపడి వచ్చి, యూనియన్ ఆఫీసు, డివిజనల్ కార్యాలయంలో తలదాచుకుంటున్నవారికి ఉచితముగా యంప్లాయీస్ యూనియన్ తరపున నిత్యం సరఫరా చేయబడుతున్నాయి

బుడమేటిలో కలిసిన కన్నీటి గాథలు

విజయవాడ సెప్టెంబరు 30

బుడమేటి వరదకు గురియై 8 అడుగుల లోతు నీరు పారిన అజిత్‌నగర్‌లో అనేక మంది ప్రాణాలు కోల్పోయి పుంటారని కాకా సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది

ఒక మాతృమూర్తి తన పద్దెనిమిది సంవత్సరాల కొడుకు వరదకు ఆహుతై పోయాడని గుండెలవిసి పోయేటట్టు రోదిస్తున్నది

గత రాత్రి అజిత్‌నగర్ నుంచి సురక్షిత ప్రాంతానికి జనాన్ని చేరవేస్తున్న పడవలో ఎక్కిన శ్రీ దంకలోని వసినిల్ల ఆ హడావుడిలో జారి నీటిలో మునిగిపోయింది ఆ వసినిల్ల ఆంతుదొరకలేదు

కొన్ని వందల సంఖ్యలో గేదెలు, పందులు వరదకు ఆహుతి అయ్యాయి

సంభవించిన జన నష్టం వివరాలు నెమ్మది నెమ్మదిగా బయటకొస్తున్నాయి

నేడు అజిత్‌నగర్‌లో వరద నీరు తగ్గిపోయింది

ఆపత్సమయంలో కలిగిన కవలలు

అజిత్‌నగర్ ఉదంతం

విజయవాడ, సెప్టెంబరు 30

ఆపదలో చిక్కుకొన్న అజిత్‌నగర్ నుంచి గతరాత్రి జనాన్ని సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్న పడవలో ఒక గర్భిణీ స్త్రీప్రసవించింది ఆమెకు కవల ఎల్లలు కలిగారు

రెండు రాత్రులు ఒక పగలు యిండ్ల కప్పులపై కాలక్షేపం చేసిన వారంతా నేడు నీళ్ళలోదిగి నడిచి బయటికి వస్తున్నారు

గమనిక

వరదలవల్లన రైలుబళ్ళు రాకపోకలు సరిలేనందున, కొన్ని కేంద్రాలలో 'విశాలాంధ్ర' దినపత్రికను అందచేయలేక పోతున్నాం పాఠకులు, ఏజెంట్లు గమనించగోర్తాం

మేనేజరు,
విశాలాంధ్ర

నాగాసమస్యపై శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ సెప్టెంబరు 29

నాగా తిరుగుబాటు నాయకులు తమ దౌర్జన్య కలాపాలను విరమిస్తూ అంగీకరించిన వరతులను అమలుపరుస్తారనే కానాశిస్తున్నట్లు ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి నేడు రాజ్యసభలో అన్నారు.

తమ్మిలేరు పొంగి ఏలూరు సగం మునక

చుట్టుపట్ల గ్రామాలలో వేలాది ఎకరాల పంటపొలాలు జలమయం

ఏలూరు సెప్టెంబరు 29

గత రెండు రోజులుగా పడుతున్న భారీవర్షాల కారణంగా తమ్మిలేరు పొంగి, ఏలూరు పట్టణంలోని పలు ప్రాంతాలను ముంచివేసింది.

తమ్మిలేరు ఏలూరు పట్టణం మూడువ్రక్కలుగా ప్రవహిస్తుంది.

వల్లవులోట, రామచంద్రరావు పేట, వెంకట్రావుపేట గాంధీనగర్, లక్ష్మి నారపుపేట, తంగెళ్ళమూడి,పవర్ పేట, ఆశోక నగర్ మొదలైన ప్రాంతాలు 4 అడుగుల నుంచి 8 అడుగల వరకూ నీటిలో మునిగాయి

జిల్లాకలెక్టరు, పోలీస్ అధికారులు రాత్రంతా నీటిగట్టున కావలా వుంచి గండ్లువడకుండా చూస్తున్నారు.

ప్రమాద ప్రాంతాలనుంచి ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు

తంగెళ్ళమూడికి నిన్న సాయంత్రమే వరద వచ్చినందున అక్కడి ప్రజలను రాత్రే ఖాళీ

(మిగతా 3 వ పేజీలో)

కాకినాడ తీరంలో 450 జాలర్లు గల్లంతు

సముద్రంలో అదృశ్యమయిన 70 పడవలను వెతికేందుకు వైమానికశాఖసహాయానికి అభ్యర్థన

కాకినాడ సెప్టెంబరు 29

450 మంది జాలరులున్న 70 చిన్నపడవలు కాకినాడ సముద్ర తీరంలో తుఫాన్ మూలంగా కొట్టుకు పోయినట్టు తెలుస్తున్నది

జాలర్ల జాడ తెలుసుకొనేందుకు భారత వైమానికశాఖ సహాయాన్ని కలెక్టరు కోరినట్టు ప్రకటించారు.

సెప్టెంబరు 26 నుండి ఈ 70 పడవలు వాటిలోని జాలర్ల జాడ తెలియటంలేదు.

మద్రాసు ఓడిస్సాలలోసహా కోస్తాజిల్లాలోని కలెక్టర్లందరికీ ఈ విషయమై హెచ్చరికలు పంపబడినాయి.

నల్లగొండజిల్లా కోదాడజిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి సంఘానికి శ్రీ యస్ పీర్ మహమ్మద్ అధ్యక్షులుగా విద్యార్థిసంఘం ఎన్నికయింది.



అజిత్‌నగర్ నుండి పడవలో పొరులను ఒడ్డుకు చేర్చుతున్న దృశ్యం.

బుడమేరు వరద ఫలితంగా నీటిలో మునిగిన ఇండ్లు

విశాలాంధ్ర

మైనారిటీ జాతులపై చైనాపాలకుల హత్యాకాండ

వరద బీభత్సం

రెండు రోజుల పాటు కుంభవృష్టి ఎతితంగా కృష్ణా గుంటూరు పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలో నదులు, వాగులు పొంగి పట్టణాలు, పల్లెలు జలమయమై, పంటలు పోయి పశువులు నశించి, విపరీతమైన నష్టాలు జరిగాయి

విజయవాడ పక్కనే ప్రవహించే బుడమేటికి ఇంతవరకూ యెన్నడూ లేనంతగా వరదలొచ్చాయి అజిత్ నగర్ పూర్తిగా వరదనీటిలో మునిగి పోయింది వేలాది ప్రజలు ఇండ్ల కప్పులపై తలదాచుకుని, అతి కష్టం మీద ఎన్నో గంటల తర్వాతగాని సురక్షిత ప్రాంతాలకు చేరుకోలేక పోయారు

కాగా అందిన వార్తలను బట్టి అజిత్‌నగర్‌లోనే పదిమంది మనుషులు అంతుతెలియడంలేదు. ఇంత వరకు నాలుగుశవాలు దొరికాయి నిద్రాలు గేదెలు వందలు, మేకలు పెద్దగా చనిపోయాయని ఎంచబడుతోంది

ఒక్క అజిత్‌నగర ప్రాంతమే కాక, కేదారేశ్వరపేట, ముత్యాలంపాడు, ఆర్ టి సి కాలనీ, వించిపేట మొదలైన ప్రాంతాలన్నీ జలమయమైనాయి

ఇదే సమయంలో కృష్ణానదికి కూడా వరదలు రావటంతో కృష్ణలంక తదితర ప్రాంతాలలోకి నీరు ప్రవహించి, ఆ ప్రాంతాన్నంతా జలమయం చేసింది

బుడమేటికి కృష్ణానదికి ఒకేసారి వరదలు రావటం అరుదని ప్రభుత్వ అధికారులు అంచనా ఆ తప్పుడు అంచనాతోనే, బుడమేటి ముంపు నివారణకు రిజర్వాయరు, డైవర్షన్ కాలువ రెండూ అవసరమై వుండగా రిజర్వాయరు పథకాన్ని బుట్టదాఖలు చేసి, డైవర్షన్ కాలువను మాత్రం ప్రభుత్వం నిర్మించింది

గత రెండేండ్లుగా, కృష్ణానదికి బుడమేటికి ఒకే సారి వరదలొస్తున్నాయి ఫలితంగా డైవర్షన్ కాలువ నిష్ప్రయోజనమై పోతున్నది ప్రస్తుతం కవులూరువద్ద డైవర్షన్ కాలువకు గండిపడి, కవులూరు గ్రామంలో 500 ఇళ్ళు జలమయమైనాయి వందలాది పశువులు కొట్టుకు పోయినట్లు తెలుస్తున్నది

పశ్చిమ గోదావరి జిల్లా లోని, కమ్మిశేరు, రామిలేరు, ఏర్పాల్వలు పొంగి ప్రవహిస్తున్నాయి, కొల్లేరు ప్రాంతమంతా ఒక పెద్ద సరస్సుగా మారిపోయి, లక్షలాది ఎకరాల పంట నష్టపడ్డది.

గుంటూరు జిల్లాలోనూ ఇదే విధంగా అధిక వర్షాలు విపరీతమైన నష్టం కలిగించాయి గుంటూరు మార్కెటింగ్ ఫెడరేషన్ వారి కార్యాలయంలో నిల్వ చేసిన పొగాకు మిర్చి రుశి లక్షల 45 వేలు కిమ్మత్తుచేసే నరుకు నష్టపడ్డది ఆ నరుకు అమ్ముడవుతుందని గంపెడాసతో ఎదురుచూస్తున్న వేలాది రైతాంగం ఈ ప్రమాదంతో ఎంతగా కుంగిపోతుందో ఊహించవలసిందేకూడా అసాధ్యం

ఖమ్మంజిల్లా మధిరలో విపరీతమైన వర్షాలు కురిసినందున వైరా నదికి వరదలొచ్చి మధిర పట్టణాన్నంతా ముట్టివేసింది

కాకినాడ తీరంలో 450 జెన్నవాండ్ర జాడ తెలియటంలేదనే ఆందోళనకరవార్త వెలువడ్డది

తంతి, తపాలా సౌకర్యాలుసైతం సరిగా లేనందున, వివిధ జిల్లాల్లో వరదల ఫలితంగా ఎంతటి విపరీతమయిన నష్టం జరిగిందో యింకా పూర్తిగా తెలియదు

విజయవాడ నుండి మద్రాసు వైపుకు వెళ్లే రైళ్ళు మినహా మిగతా రైలుమార్గాలన్నిటా బళ్ళునడవటం లేదు రోడ్లకు కూడా గండ్లు పడటంతో ప్రయాణసౌకర్యాలన్నీ దెబ్బతిన్నాయి.

ప్రయాణ సౌకర్యాలు ఒకటి రెండు రోజులలో బాగుపడవచ్చు కాని వరదల ఫలితంగా అందుకూలిపోయిన పేదలకు, పంటలు, పశువులు నష్టపడిన రైతాంగానికి జరిగిన నష్టం మాత్రం అపారం.

ప్రభుత్వం వెంటనే కదిలి, నష్టపడిన ప్రజలకు గృహ నిర్మాణానికి సత్వర సహాయం అందచేయాలి పశువులను గుర్రాలను కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వించాలి

పంటలకు జరిగిన నష్టమెంతో వివరించి రైతాంగానికి సత్వర సహాయం అందించటంకూడా అవసరం ఈ తక్షణచర్యలతోపాటు దీర్ఘకాలిక పథకాలను కూడా ప్రభుత్వం చేబట్టాలి

బుడమేటికి ఒక్క డైవర్షన్ కాలవవల్ల ప్రయోజనం శూన్యమనీ రిజర్వాయరు నిర్మాణం, అత్యవసరమనీ గత రెండేళ్ల అనుభవమే స్పష్టం చేస్తున్నది డైవర్షన్ కాలువ సైతం వరద నీటిప్రవాహాన్నంతటినీ పట్టించగలిగినంత స్థాయిలో లేదు కనుక ప్రభుత్వం ఇంతవరకూ ప్రదర్శించిన అలక్ష్యభావాన్ని విసర్జించి, బుడమేటి రిజర్వాయరు నిర్మాణానికి పూనుకోవటం అవసరం

విజయవాడ కృష్ణలంక ప్రజలకు రక్షణగా కరకట్ట ఒకటి ఉన్నది కాని ఇది పక్కా నిర్మాణంకాదు 50 లక్షల ఖర్చుతో పక్కా కరకట్టను నిర్మించవచ్చునని అంచనా ఐనా ఆకొత్తకేటాయింపులు లోతిస్తున్నారు ప్రతి ఏడూ కృష్ణకు వరద వచ్చి నప్పుడల్లా, కృష్ణలంక ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని రోజులు గడపవలసి వస్తున్నది

ఈ వరద ప్రమాదం ఫలితంగా, రాష్ట్రంలోఆహారసంక్షోభంతీవ్రమయ్యే ప్రమాదముంది అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదముంది

ఆంధ్ర ప్రజల అవసరాలను ఏ మాత్రమూ గమనించకుండా, ఇప్పటికే ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు యథేచ్ఛగా ధాన్యం రవాణాను అనుమతిస్తున్నది. ఈ పరిస్థితి ఇక ముందుకూడాకొనసాగితే, ఆంధ్రలో కరువు పరిస్థితి ఏర్పడటం ఖాయం

ప్రభుత్వం హామీలు పద్ధతిలో నిదానంగా, మందకొడిగాకాక అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు భావించి, సత్వర సహాయక చర్యలకు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము

భారీ పరిశ్రమల ప్రాముఖ్యతపై శ్రీశాస్త్రివైఖరిఏమిటి?

న్యూఢిల్లీ సెప్టెంబరు 28

ప్రణాళికల కాగితంపైన కాక అసలు వరదటంపైన ఎక్కువశ్రద్ధ వహించాలని ప్రధానమంత్రి నెహ్రూ చెపుతున్నారు భారీ పరిశ్రమల రంగంలో కొన్నింటి నిర్మాణాన్ని వాయిదావేసి, వెంటనే ఆదాయాన్నిచ్చే పరిశ్రమలకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలని అంతకుముందు ఆయనచేసిన ప్రతిపాదనకు తోడుగానే ప్రధాన మంత్రి ఈమాటన చేశారు.

ఇప్పుడు నిర్మాణంలో ఉన్న అనేక పరిశ్రమల దాలకాలంవరకు ఆదాయాన్నివ్వవని ప్రధానమంత్రి వాదన రూ 80 కోట్ల పెట్టుబడి చేసేపరిశ్రమ నిర్మాణం నాలవసంవత్సరప్రణాళికకు వాయిదా వేయబడటాయి దీర్ఘకాలానికి గాని ఆదాయం ఇవ్వని పరిశ్రమలే ప్రధ్యేయ్యలనికి. అధిక ధరలకు ప్రధాన కారణమని కూడ ఆయన వాదిస్తున్నారు.

ఈ వాదనలో చాల లోపాలున్నాయనేది స్పష్టంగా కనిపిస్తున్నది ఎందుచేతనంటే ఈ పరిశ్రమల నిర్మాణానికి గాను మనం పొందుతున్న విదేశ సహాయం వీటికే ఉపయోగించవలసివుంది ఇప్పుడు ఆ పరిశ్రమలు వెంటనే ఆదాయంఇవ్వవనీ, కారణంతోవాటినిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తే వాటికై మనం పొందుతున్న విదేశ సహాయంకూడా ప్రస్తుతానికి నిరుపయోగంగా ఉంటుంది పైగా ప్రధాని పేర్కొన్నకొత్త పరిశ్రమల నిర్మాణానికి విదేశ సహాయాన్ని పొందటం అనేది ఒక సమస్యగా తయారవుతుంది

ఈ సందర్భంలో మరో ప్రశ్నకూడా ఉదయిస్తున్నది. త్వరగా ఆదాయాన్నివ్వగల పరిశ్రమలని ప్రధాని పేర్కొన్న ప్రాజెక్టులు అనుకున్న ప్రకారమే అని పరిశీలిస్తాయ్యగల వని గ్యారంటీ ఏమిటి?

ఏవైనప్పటికీ ఒక్క విషయం మాత్రం నిస్సందేహమైనది జరుగుదేశం. వ్యక్తిపై ఆధారపడగల దేశంగా తయారవాలన్నదో పారిశ్రామికీకరణ పునాదిగా ఉండాలి దీనినిబట్టి అభివృద్ధిచెందిన దేశాల స్థాయికి చేరాలన్నా తప్పనిసరిగా భారీపరిశ్రమలను స్థాపించాలన్న మాట. ఈ పరిశ్రమల నిర్మాణం జరిగితే వెంటనే ఆదాయంరాని మాట నిజమే. అయితే తక్షణం ఆదాయం రావాలనేదే సూత్రంగా పెట్టుకుంటే భారీ పరిశ్రమలకు ఉన్న ప్రాముఖ్యత అంతా గాలి తెగిపోతుంది.

అసలు ప్రధానమంత్రి తన ఉద్దేశమేమిటో స్పష్టంగా తెలియవలసి ప్రజలలో ఏర్పడిన భయాందోళనలను తొలగించాలన్న ప్రధాన మంత్రి తాను భావించే దేమిటో స్పష్టీకరించాలి భారీ పరిశ్రమల నిర్మాణం భారతదేశానికి అత్యంత విలువమని దానిని తరుంచుచేశక్తి లేదనే మితవాద శక్తుల దోరణికి ప్రధాని లొంగిపోయారా అనే అనుమానానికి ఆధారాలు. లేకపోలేదు అది నిజం కావట్లయితే నెహ్రూ అనుసరించిన భారీ పరిశ్రమల ప్రాముఖ్యత అనే విధానం నుండి తాను మారమనలేదని శ్రీ శాస్త్రి స్పష్టీకరించాలని అభిజ్ఞుల భావన.

చైనా ప్రజావిమోచన సైన్యం మాజీ మేజర్ జనరల్ కథనం

1962 మేలో చైనాలో ఒక విషాద సంఘటన జరిగింది కజక్ స్వయంపాలిత ప్రాంతానికి చెందిన 40 మంది పౌరులు స్థానిక కమ్యూనిస్టుపార్టీ కమిటీ కార్యాలయానికి వెళ్ళి తాము సోవియట్ యూనియన్ వెళ్ళిపోదలచామనీ అనుమతివ్వమని కోరారు వారిపై పార్టీ కార్యాలయం కిటికీలనుండి తుపాకిగుండ్లు వర్షించాయి ఆ అమాయకులయిన కజక్ ప్రజలు చైనా పాలకుల జాతి దురహంకార విధానానికి బలి అయ్యారు

ఈ జాతి దురహంకార విధానానికి నిరసనగా యుగుర్ జాతీయుడు చైనా ప్రజావిమోచన సైన్యంలో మేజర్ జనరల్ గా పనిచేసి జూన్ 13సెప్, సోవియట్ పారిపోయి, సోవియట్ పౌరసత్వం స్వీకరించాడు చైనాలో యథార్థ పరిస్థితులను గురించి ఆయన ఇటీవల వ్రాసిన ఈ వ్యాసాన్ని నోవోస్తీ వార్తా సంస్థ ప్రచురించింది

నా జీవితంలో హెచ్చుభాగం, చైనాలోని టీన్‌షాన్ పర్వత శ్రేణుల అవతలనే గడిపాను ఆ రోజులలో జరిగిన పుటనల సంగతి చెప్పాలంటే

నా కుటుంబం చైనాను వదలిపెట్టి రావటం, సోవియట్ యూనియన్ చేరడం ఏమంత కీలకమైన విషయం కాదు

ఎందుకంటారా? మొదటి విషయం మొదటి నుంచీ నేను చైనా ప్రజారిపబ్లిక్‌లో ప్రముఖ స్థానంలో వుంటూ వచ్చాను అది అడుగడుగునా నా హృదయానికి అవరోధమైంది రెండవ విషయం పుట్టిపెగిగిన ప్రాంతాన్ని, పాటిదేశస్థులను, ఆప్తమిత్రులను, సాటి సైనిక మిత్రులను వదలి రావడం ఎంత బాధాకరమో ఊహించండి!

మైనారిటీ జాతుల విషయంలో చైనా పాలకులు అంతకంతకు నిరంకుశంగా ప్రవర్తిస్తుండడం నేను కళ్ళారా చూశాను.

నింకియాంగ్ రాష్ట్రాన్ని 'చైనీయం' చేయడం తమ సంకల్పమని పెకింగ్ బాహాటంగానే చాటుతూ వచ్చింది ఉత్తర సరిహద్దున గల సోవియట్ యూనియన్ సంబంధి నింకియాంగ్‌ను పూర్తిగావేరుచేయడానికి తగినకట్టుదిట్టాలు చేయడం పెకింగ్ పాలకులు ప్రారంభించారు

చైనా అధికారులు నింకియాంగ్ ప్రజలను అన్యాయంగా, అహంభావంతో అవమానపరుస్తుంటే చూసి, నాహృదయం తరుక్కుపోయింది

సోవియట్ సరిహద్దు ప్రదేశాలైన ఇలి, తర్బగాతై అల్టాయ్ ప్రాంతాలలోని స్థానిక ప్రజలు జాతీయ సైన్యంగా ఏర్పడి దాంగ్ కైషేక్ ముఠాకు చెందిన లక్షమంది సైనికులను పట్టుపెట్టిన సంగతి చైనా ప్రభుత్వానికి తెలియనిదికాదు చైనా సార్వత్రిక విప్లవలో మా తిరుగుబాటుకూడా ఒకభాగమని ఆరోజుల్లో మావోసేటుంగ్ స్వయంగా ప్రకటించాడు కాని, అతడు ఎంకియాంగ్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన వీరయోధులనే ఈ నాడు చైనా ప్రభువులు నానా చిత్రహింసల పాల్చేస్తూ అణచివేస్తున్నారు.

అమానుష ప్రవర్తన

1962 మే నెలలో ఒక మునగ జరిగింది. అంతకంటే అమానుషమైనదీ అపూర్వమైనదీ అడుగుగా మాత్రమే మనం మానవేతిహాసంలో చూడగలం

ఇలి - కజక్ స్వయంపాలిత ప్రాంతానికి చెందిన 40 మంది పౌరులు స్థానిక కమ్యూనిస్టు పార్టీకమిటీ కార్యాలయానికి వచ్చి తాము సోవియట్ యూనియన్‌కువెళ్ళి పోవడానికి అనుమతింపవలసిందిగా కోరారు కాని వారి గోడు ఆలకించిన నాధుడులేక పోయాడు పార్టీకార్యాలయం ముందు మూడువందల మంది జనం గుమిగూడారు పార్టీ కార్యాలయ భవనం కిటికీలలో నుంచి మరుతుపాకులు బటబటా పేలసాగాయి అదే సమయంలో వీధి అవల వైపున్న ప్రాంతీయ సైనిక కార్యాలయం నుండి కూడా తుపాకిగుళ్ళు జనంపై వర్షించాయి నిరాయుధులైన ప్రజలు, అరమూ కురమూ తెలియని అమాయక ప్రజలు, గొర్రెలను కాచుకొని, బూములు దున్నుకొని జీవించే సామాన్య ప్రజలు ఒక్కొక్కరే నేలకొరిగారు. ఇతనికి వారు చేసిన పాపం ఏమిటి? ఏమీ లేదు. అధికార మదాంధుల అగ్రహానికి వారు ఆహుతులు అయిపోయారు

ప్రాణాలు పోగా మిగిలిన జనం పారిపోయారుపార్టీకార్యాలయ ముందుగుమాలుగుట్టలు గుట్టలుగా పడివున్నాయి స్త్రీలు పిల్లలు పసికందులు శవాలు అని తాతుల విషయంలో చైనా నాయకులు అవలంబించిన విధానం పూర్తిగా విఫలమైన దనడానికి ఆశవాలగుట్టలే సాక్షీభూతం. ఈ కిరాతక కృత్యం చైనా నాయకులను జీవితాంతం పీడకలగా వెంటాడక తప్పదు

ఇంత జరిగినా కూడా వారు కమ్యూనిస్టులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారు కజక్ పార్టీకి దాంగ్ సుదీర్ఘకాలపు వట్టిచేతులతో పైదులుకోని మా పిపుల్‌మీద కత్తులకు జేర్చాము

అది నరకయాతనల సృష్టి బొత్తాల పంటకాదు కూములను పాగుచేసింది రైతులుకాదు పై నికదళాలు. పైనిక దళాలను మాత్రం పెకింగ్ ప్రభువులు కరుణించారనుకోకండి పెకింగ్‌నుంచి సైన్యాధినేతలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి కమ్యూన్లు కూలిపోతే సైన్యాధినేతల తలలు ఎగిరిపోతాయి అదీ ఆ ఉత్తర్వులలోని సారాంశం.

అనేకమంది తలలు అలాగేవి రిపోయాయి తలలేని చైనా విద్వాంసవేత్తలు చేసిన తప్పులు ఇతరుల తలలు ఎగిరిపోయాయి. అలా అనేక మంది తలలు తీసినంత మాత్రాన కమ్యూన్లు ఏమన్నా నిలిచాయా? అదీ లేదు ఒకదాని తర్వాత ఒకటి వరుసగా నీటి బుడగల్లాగా పేలిపోయాయి

ఇక అల్పసారిశ్రామికీకరణ ప్రహసనం సంగతా దాన్ని గురించి చెప్పనే అవసరం లేదు చైనా ప్రజలకు కావలసింది అలాంటి పారిశ్రామికీకరణే నా

భగవత్సమాన్య నోటినుంచి వెలువడిన ప్రవచనాన్నిగాని, పరకాలనుగాని వదిలిందానికిచైనాలో ఈనాడెవరు సాహసించగలరు

నికియాంగ్ యుగుర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కమిటీ కార్యదర్శి లిన్‌పోమెంగ్ నింకియాంగ్ కమ్యూనిస్టులమైన మాతో ఎదే పదే చెబుతుండేవాడు ఆ నాటి మాట్స్కు ఈనాడు మావోవెటుంగ్‌గా అవతార మెత్తారని దీనిని గురించి వేరే చెప్పనవసరంలేదు ఇతకంటే హాస్యాస్పదమైనదీ అరరహితమైనదీ, అని పేకమైనదీ వేరొకటి వుండదు

నేను అనేక సందర్భాలలో మాకాను కొత్తగా పెళ్ళిచేసుకొన్న వధూవరులు మావో చిత్రపటం ముందు మోకరిల్లడం కళ్ళారా చూశాను బుద్ధుని విగ్రహం ముందు మోకాలేళ్ళ భక్తులు గుర్తుకొచ్చారు చైనాలో ఈ పద్ధతి పాటించని వారిని, కాకుల్లాగా పొరుగుకు తీసారు. వీళ్ళకికి ఇవి వట్టిదిలిపి చేత్త వ్యక్తి పూజకు సంబంధించిన దానుణమైన చేష్టలు యింకా చాలా వున్నాయి ప్రతీకార చర్యలు నివక్ష చర్యలు పెద్దయెత్తున సాగుతున్నాయి

నేను నా కుటుంబంతో సహా చైనాదేశాన్ని వదిలి సోవియట్ భూభాగంలో అడుగు పెట్టాను.

పెకింగ్ పిడివాదులు తలక్రిందులుగా తపస్సు చేసినా, తమ ఈ ప్రణాళిక నెరవేర్చుకోగలగడం కల్ల సోవియట్ యూనియన్‌ను అప్రతిష్టపాల్చేయడం వారి తరంకాదు

జూన్‌ను తెపేవ్

లండన్ పర్యటనకు శ్రీ శాస్త్రి అంగీకారం

బ్రిటిష్ వర్గాల ధృవీకరణ

లండన్ సెప్టెంబరు 29

బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలు జరిగిన తదనంతరం భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి లండన్‌లో పర్యటించడానికి అంగీకరించారని నే దిక్కడ ధృవీకరించారు

జూలైలో జరిగిన కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశానికి శ్రీ శాస్త్రి అనారోగ్య కారణాల మూలంగా హాజరు కాలేక పోయినందున ఆయన తిరిగిలండన్ సందర్శించడానికి ఆహ్వానం పంపించవలసినదిగా ఢిల్లీలోని లండన్ హైకమిషనర్ గారబూన్ బ్రిటన్ అధికార వర్గాలకు సూచన పంపారు ఈ ఆహ్వానాన్ని భారత ప్రధాని అంగీకరించారని అయితే బ్రిటన్‌లో అక్టోబరు 15 వ తేదీ జరుగనున్న జనరల్ ఎన్నికల అనంతరమే ఈ పర్యటన ఏర్పాటు జరుగుతుందని బ్రిటిష్ అధికార వర్గాలు చెప్పారు

కటక్ సంఘటనలపై న్యాయ విచారణకు తిరస్కృతి

భువనేశ్వర్ సెప్టెంబర్ 28

కటక్‌లో విద్యార్థుల పోలీసుల మధ్య సంఘర్షణలకు దారితీసిన కారణాలను గురించి న్యాయవిచారణ జరిపించాలని ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు చేసిన విజ్ఞప్తిని హోంమంత్రి నేలమణి రౌతు రాయ్ నేడు తోసిపుచ్చారు

ఇటీవల పర్యటనలలో పోలీసులు అత్యాచారాలకు దిగారన్న ఆరోపణల్ని హోంమంత్రి నిరాకరించారు

ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణ సమగ్ర బిల్లు తెచ్చేటందుకు ప్రభుత్వయోచన

న్యూఢిల్లీ సెప్టెంబరు 29

ప్రజాప్రాతినిధ్య చట్టంలోని లోపాలను తొలగించేటందుకు ఒక సమగ్రమైన బిల్లును తెచ్చేటందుకు ప్రభుత్వం యోచిస్తున్నదని కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు ఈ రోజు రాజ్యసభలోచెప్పారు

తమ స్వంత రాష్ట్రాల వెలుపల వుద్యోగ విధులను నిర్వర్తిస్తున్న పైనికులకు తమ ఓటు హక్కు వినియోగించుకొనే దుస్థితి కల్పించే ఒక బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో మంత్రి యీ విషయం వెల్లడించారు.

యస్. యస్. పి. నాయకుని రిమాండ్

వారణాసి సెప్టెంబరు 28

అధిక ధరలకు నిరసనగా ఉత్తర ప్రదేశ్‌లో సాగుతున్న ఆందోళన సందర్భంలో సెప్టెంబరు 14 వ తేదీన అరెస్టు చేయబడిన అఖిలభారత సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నారాయణ్‌ను నేడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా ఆయనను అక్టోబరు 6వ తేదీ వరకు రిమాండులో వుండవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు

కేరళలో నిర్బంధ బియ్యం సేకరణ

రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తర్వు జారీ

తిరువనంతపురం సెప్టెంబరు 28

నిర్బంధ బియ్యం సేకరణ ఉత్తర్వును కేరళ ప్రభుత్వం నేడు జారీచేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం ప్రతి వ్యవసాయదారు నిర్బంధంగా ప్రభుత్వానికి తాను పండించిన ధాన్యాన్ని అమ్మాలి ధాన్యం ఎంత అమ్మాలనే విషయాన్ని ప్రభుత్వం గజెట్‌లో ప్రకటిస్తుంది. ప్రభుత్వం ప్రతిపాద గజెట్‌లో ప్రకటించిన నభకాలకు అనుగుణ్యంగా రైతులు ధాన్యం అమ్మాలి.

టిటో, సెలాసీ భేటీ

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 29

కైరోలో జరిగే తటస్థ దేశాల శిఖరాగ్రసభ జయప్రదం కాగలదనే ఆశాభావాన్ని ఇథియోపియాచక్రవర్తి హైలీసెలాసీ. యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు వెలిబుచ్చారు

కైరోసభ ప్రాముఖ్యతను, ముఖ్యంగా శాంతియుత సహజీవన సమస్యలను పరిష్కరించటంలో దానికిగల ప్రాధాన్యతను వారు గుర్తించారని ఒక ప్రకటన వెలువడింది.

ఉభయ నాయకులు వేరేక్కడ సంభాషణలు జరిపారు.

ప్రధాని శ్రీ శాస్త్రి దక్షిణాది పర్యటన

అక్టోబరు 3 వ వారంలో

న్యూఢిల్లీ సెప్టెంబరు 30

ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి అక్టోబర్ నెల మూడవ వారంలో రెండు రోజులపాటు దక్షిణాదిలో పర్యటిస్తాడు కైరోలో జరిగే అలీన దేశాల మహాసభకు హాజరై తిరిగి వచ్చిన తరువాత ఆయన పర్యటన తేదీలను నిర్ణయిస్తారు

ప్రధానితన దక్షిణాది పర్యటనసందర్భంలో తూతికోరిన్ రేవుఅభివృద్ధి కార్యక్రమాలకు వారంభోత్సవం జరుపుతారు తూతికోరిన్ రేవున పెద్ద రేవుపట్నంగా అభివృద్ధి చేస్తాడం. ప్రస్తుత పట్టంలో ఈ పథకం నిర్మాణ కార్యక్రమాలకు రు 18 కోట్ల రూపాయలు వ్యయమౌతాయి

ప్రైస్‌కాన్సిల్ లక్ష్యం

లోక్ సభలో సమాచార శాఖ ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ సెప్టెంబరు 29

ప్రైస్ కాన్సిల్ బిల్లులో పేర్కొన్న ప్రైస్ కాన్సిల్ లక్ష్యం పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి, భారత దేశంలో వార్తాపత్రికల స్థాయిని పెంపొందించడానికి ఉద్దేశించినదని సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ నేడు లోక్‌సభలో చెప్పారు

ఆయన ఈ బిల్లును ఉభయసభల సంయుక్త కమిటీకి నివేదించారు.

కవులూరు గ్రామంలో రూ॥ 2 లక్షల ఆస్తి నష్టం

విజయవాడ, సెప్టెంబరు 30

కొండపల్లి ఫిర్కాలోని కవులూరు గ్రామం వద్ద డైవర్షన్ కాలువకు బుడమేటికి వరదలు రావటంతో గండ్లుపడి కవులూరు తూలప్రోలు పైడూపుపాడు గ్రామాలు జలమయమయ్యాయి దీనివల్ల కవులూరు పి డబ్ల్యు డి. చెరువుకు కూడి గండ్లు పడడ తో ఆ గ్రామంలో 500 ఇళ్ళు పూర్తిగా నీట మునిగాయి 300 ఇళ్ళు కొట్టుకొనిపోయాయి ఆ గ్రామములో దాదాపు 6, 7 అడుగుల నీరు నిలిచివుంది.

ఈ వరద నీటిత్కారణంగా ఆ గ్రామానికి 2 లక్షలు పైగా నష్టం వాటిల్లి ది. దాదాపు వంద పశువులు వంద గొర్రెలుకూడా కొట్టుకు పోయినట్లు తెలుస్తున్నది

కొండపల్లి, కవులూరు రహదార్లన్నీ తెగిపోయాయి

ఇటువంటి వరదలను తా మెప్పుడూ చూడలేదని ఆ గ్రామ ప్రజలు చెప్పుచున్నారు. చుట్టుప్రక్కల వున్న వరి పొలాలన్నీ నీటిలో మునిగిపోవటంతో అదంతా ఒక మహా సముద్రంలా ఉంది.

ప్రత్యక్ష పన్నుల సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ సెప్టెంబరు 29

ప్రత్యక్ష పన్నుల సవరణ బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

పన్నులు చెల్లించే వారికి అనవసరంగాఖర్చుగా ఇబ్బందులను తొలగించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని ఆర్థికమంత్రి అన్నారు.

మొత్త మీద పన్నులను తగ్గించడానికి ఈ బిల్లు ఉద్దేశించ బడలేదనీ కొన్ని వందల్లాలో ఇబ్బందులను తొలగించటమే ఈ బిల్లు లక్ష్యమనీ ఆయన అన్నారు.

ఈ చర్యవల్ల దనిక వర్గాలకు పెద్దలాభం ఏమీ ఉండదనీ మధ్యరకం ఆదాయ వరాలకు స్వల్పాదాయవరాలకు కొన్ని సౌకర్యాలు కల్గుతాయనీ చెప్పారు.

గత సంవత్సరం పన్నుల ద్వారా రూ॥ 520 కోట్లు వసూల అయిందని అన్నారు

పన్నుల ఎగవేతను అరికట్టడం అవసరమే కాని ఆ ప్రయత్నంలో పన్నులు చెల్లించడానికి ఇబ్బందులు కలుగచేయరాదనీ, అవసర నిర్బంధం తగదనీ చెప్పారు.

అంతకుముందు ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ యస్ యం బెనర్జీ ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూపన్నుల ఎగవేతను అరికట్టడానికి గట్టిచర్యలు తీసుకోవాలని కోరాడు.

వెలంగారీ జీతాలుతిచ్చుకునే ఉద్యోగులకు కొన్ని సౌకర్యాలు యిచ్చినందుకు కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. సి. హెడా తన హర్షాన్ని ప్రకటించారు.

జీతాల నిరాకరణకై పిలుపు

ప్రదేశ్ వైద్యోద్యోగుల సంఘ సమర్థన

విశాఖపట్టణం సెప్టెంబరు 28

ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం వి భద్రం ప్రధాన కార్యదర్శి, శ్రీ కె గురుమూర్తిగార్లు ఈ విధంగా ప్రకటిస్తున్నారు

"రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు అక్టోబరు 1 వ తేదీలు తీసుకొన నిరాకరించ వలసిందన్న పిలుపును ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల సంఘం పూర్తిగా బలపరుస్తూంది. ఆ తేదీన జీతాలు ముట్టవలదని వైద్యోద్యోగు లందరకూ విజ్ఞప్తి చేస్తూంది. ఆ విధంగా కడుపుభరత్వం పెంపుదలకై సాగుతున్న ఆందోళనకు తోడ్పడ గోరుతుంది."

కదిరి తాలూకాలో చౌకడిపోలను ఏర్పరచండి

సమితి, పంచాయతీ అధ్యక్షుల విజ్ఞప్తి

కదిరి, సెప్టెంబరు 30

అనంతపురం జిల్లా, కదిరి తాలూకాలోని పందాయతీ సమితి అధ్యక్షులు, పందాయతీ అధ్యక్షులు, వివిధ రాజకీయపక్షాలుగల 35 మంది ప్రముఖులు జిల్లా కలెక్టరు ద్వారా ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని పంపారు.

అందులో తమ ప్రాంత పరిస్థితులను గురించి వారు ఇలా తెలిపారు:

"నియ్యం వగైరా ఆహార వస్తువులధరలు దినదినానికీ పెరిగిపోతూన్నవి. ధరలు మేరకు పెరుగుచున్నవో సామాన్య ప్రజలు అదాయం ఆ మేరకు పెరగడంలేదు పరిణామంగా పట్టణాలలో నివసించే దిన్న వుద్యోగస్తులు మధ్యతరగతి ప్రజలు, కూలీలు కార్మికులు అధికధరలకు తిండిగింజలు కొనలేక బాధపడుచున్నారు. గ్రామ సీమలలో నివసించే దిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు అంతకంటే యెక్కువగా బాధపడుచున్నారు.

ప్రజలకు తిండిగింజలు సప్లయి చేయడం ప్రభుత్వ కనీసధర్మం. కాబట్టి ప్రభుత్వం ఈ క్రింది న్యాయమైన తక్షణ కోర్కెలను వెంటనే అంగీకరించి అమలుజరపాలని విజ్ఞప్తి చేయుచున్నాము

1 కదిరి పట్టణంలో ప్రతివార్డుకు ఒక నాకధాన్యపు డిపోను తెరవాలి డిపోలో ధాన్యం ప్రతిసమయం అమ్మకానికి కావలసినంత ప్రభుత్వం సప్లయి చేయాలి

2 కుటుంబ సంఖ్యను బట్టి కుటుంబానికి కావలసినంత ధాన్యం పోతాయను నిర్ణయించి రేషన్ కార్డుల ద్వారా ధాన్యం సరఫరాచేయాలి.

3 కాలూకాలో గల ప్రతి రెవిన్యూగ్రామానికి గ్రామ జనాభాను బట్టి తగినన్ని చౌక ధాన్యపు డిపోలు తెరవాలి. తక్షణం గ్రామానికి ఒక్క డిపో ప్రకారం అన్ని గ్రామాలలోను తెరవాలి

4 ధాన్యం సక్రమంగా సంపిణీ జరిగేటట్లు చూడడానికి వివిధ రాజకీయపక్షాల నాయకులు, ఇతర పెద్దలు, ప్రజాప్రముఖులతో కూడుకొన్న అఖిలపక్ష ఆహార కమిటీలను నియమించాలి. ఆహార కమిటీలు గ్రామ స్థాయిసుండి తాలూకా, జిల్లాస్థాయివరకు యేర్పాటు చేయాలి.'

భారత్‌కు స్వీడన్ అభివృద్ధి రుణం

ఒప్పందంపై సంతకాలు

స్టాక్‌హోం సెప్టెంబరు 29

మనదేశ అభివృద్ధి పథకాలకోసం స్వీడన్ 3 కోట్ల 60 లక్షల క్రోనర్ల రుణం యివ్వడానికి నిశ్చయించింది. ఈ ఒప్పందంపై యీరోజు స్టాక్‌హోంలో ఉభయప్రభుత్వాల మధ్య సంతకాలు జరిగాయి.

ఈ మొత్తంలో ఒక కోటి క్రోనర్ల మొత్తం వస్తుసంపదలో గ్రాంటుగానూ మిగతా మొత్తం అభివృద్ధి రుణ

కాశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు

నానాటి ఉధృతమవుతూ వుండటం ఆందోళన కరంగా వుందని శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబరు 28

జమ్మూ - కాశ్మీరులో యుద్ధవిరమణకు విరుద్ధంగా జరుగుతున్న సంఘర్షణలు సాధ్యమైనంత త్వరగా సమసిపోవాలని భారతదేశం ఆతురత చెందుతున్నదని రక్షణమంత్రి శ్రీ చావన్ నేడు తనమంత్రి వర్గ అనధికార సలహా సంఘ సభ్యులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు

ఈ విషయంలో భారతదేశం పాకిస్తాన్ ప్రభుత్వానికి, సమితి పరిశీలకులకు అనేక ప్రతిపాదనలు చేసిందని పట్టు విడువకుండా వాటి విషయమై పనిచేయడానికి నిశ్చయించాం కుదిరితే ఆయన తెలిపాడు.

బ్రిటన్‌లో ఎన్నికలు ముగిసిన తరువాత తాను ఆ దేశాన్ని సందర్శించి భారత నౌకా దళానికి అవసరమైన ఆయుధ సామగ్రి విషయమై చర్చలు జరపగలనని శ్రీ చావన్ వెల్లడించాడు

సోవియట్ యూనియన్ నుంచి భారతదేశం పొందుతున్న ఆయుధ సహాయం గురించి అమెరికా అపార్థం చేసుకొనే సమస్య లేదని శ్రీ చావన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వివరించాడు.

యూరి ప్రాంతంలో 400 పాక్ సైనికుల దాడి

అయిదారు రోజుల క్రితం కాశ్మీరులోని యూరి ప్రాంతంలో 400 మంది పాక్ సైనికులు యుద్ధవిరమణ ఒప్పందానికి విరుద్ధంగా భారత గస్తీ దళాలపై దాడుల జరిపారనీ ఇటీవలి సంవత్సరాలలో ఇంత పెద్ద యెత్తున దాడి యింతకు ముందెన్నడు జరగలేదని తెలుస్తున్నది

యూరి వద్ద సంకుల సమరం సాగిం దని, ఒక సందర్భంలో ముష్టియుద్ధం కూడా జరిగిందని తెలుస్తున్నది.

కొన్ని గంటల పోరాటం అనంతరం భారత సైనికులు పాక్ సైనిక మూకను వెనక్కు నెట్టగలిగారు.

ఈ సంఘర్షణ విషయంలో సమితి ప్రధాన పరిశీలకుడు జనరల్ నిమ్మో తీవ్రమైన సైనికుని అవలంబించారని, పాకిస్తాన్ కవ్వింపును తీవ్రంగా జరపనిస్తూ సమితి కేంద్ర కార్యాలయానికి వివేచిక పంపారని తెలుస్తున్నది

సరిహద్దు సంఘర్షణలో పాక్ సైనికులు భారీ ఆయుధాలను ఉపయోగించడం ఈ మధ్య పరిపాటి అయింది. యుద్ధ విరమణరేఖ సమీపంలో వారు టాంకులను సమీకరిస్తున్నారు.

నేపాల్‌కు అమెరికా, బ్రిటన్‌ల అయుధ సహాయం

కాట్మండ్ సెప్టెంబరు 28

అమెరికా బ్రిటన్ దేశాలనుండి ఆయుధ సహాయాన్ని రాబోయే నెలనుండి నేపాల్ పొందుతుందని, దీనివల్ల తమ సైన్యాలను అదనికి కరణ చేయటం జరుగుతుందని నేపాల్ ప్రధాని డాక్టర్ తులసిగిరి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు

ఈ విషయంపై తరువాత విదేశాంగశాఖకు చెందిన ఒక అధికారి వివరిస్తూ అమెరికా అందే వైర్‌లెస్ పరికరాలు, వైద్య పరికరాలు ఓడల లోనికి ఎక్కించడం ప్రారంభించిందని బ్రిటన్ మాత్రం ఆయుధాలను రహదారుల్ని నిర్మాణంచేసే పరికరాల్ని వచ్చే నెలలో ఓడలకు ఎక్కిస్తుందని తెలియజేశారు

ఈ దేశాలతో తరువాతజరిగే చర్చల అనంతరం భారతదేశం పరవరా చేయగల ఆయుధాలు మినహా తదితర ఆయుధాలకొరకు వీటికి ఆర్డర్లు ఇవ్వబడతాయని వీరు తెలియజేశారు

కైరోలో రాబోవు నెలలో జరుగబోయే అలీనరాజ్యాల సభలో ఏ రెండు దేశాలకు సంబంధించిన సరిహద్దు, తదితర తగాదాలు చర్చకు వచ్చిన ఎడల నేపాల్ ఏదేశం తరపున కూడ చర్యలలో పాల్గొనదని డాక్టర్ తులసిగిరి తెలియజేశారు

కైరో అలీనరాజ్యాల శిఖరాగ్రసభకు మలేషియాకు వ్యతిరేకంగా తన ప్రధానవేదికగా ఇండోనేషియా వినియోగించు కొనుటకు అను మతించరాదనే. మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ విజ్ఞప్తిని నేపాల్ బలపరు స్తుందని తులసిగిరి చెప్పాడు.

సౌదీక్ చర్యకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో అనేకమంది కార్యోన్ముఖ ప్రధానమంత్రి పాదికను సమర్థిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని శ్రీ శాస్త్రి అధ్యక్షతన నేడిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశంలో పలువురు సభ్యులు జమీగులాం మహమ్మద్‌పై కేసులను త్వరితంగానూ స్థిరమైనవీ అవిరంగా జమీ అరెస్టులో నిర్బంధిత అనుమానాలకు వ్యక్తి చెప్పాలని కోరినట్లు తెలుస్తున్నది.

లాటిన్ అమెరికా దేశాల అభివృద్ధికి శాంతి అవసరం

పెరూలో డిగాల్ ప్రసంగం

లిమా సెప్టెంబరు 28

దక్షిణ అమెరికా దేశాలు ఆర్థికంగా అభివృద్ధిపొంది, అంతర్జాతీయ రాజకీయ రంగంలో తగు పాత్ర వహించడానికి శాంతి అవసరమని ఫ్రాన్స్ భావిస్తున్నదని ప్రెసిడెంట్ డిగాల్ నేడిక్కడ అన్నారు.

పెరూ అధ్యక్షుడు యిచ్చిన ఒక విందులో డిగాల్ మాట్లాడుతూ దక్షిణ అమెరికా దేశాల మధ్య సహకారం పెరగాలని ఫ్రాన్స్ కోరుకున్నదని అన్నారు.

యమునానది నీటి మట్టం పెరుగుదల

న్యూఢిల్లీ సెప్టెంబరు 28

యమునానది నీటిమట్టం నేడు ప్రమాద స్థాయిని దాటిపోయింది.

నదిలో నీటి మట్టం యీ స్థాయికి పెరగడం ఈసారి వర్షరుతువులో ఇది మూడవసారి

శ్రీ మగ్దుం కవితపై అధికార్ల మిడిమిడి జ్ఞానం

గత మాసం ఢిల్లీలో 'షమా' ఉర్దూపత్రిక జప్తు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30

సుప్రసిద్ధ ఉర్దూకవి కార్మిక నాయకులు, శ్రీ మఖ్దుం మొహియుద్దీన్ రచించిన లఖ్ తిగర్ అనే కవిత ప్రచురించిన గత మాసం షమా పత్రికను ఢిల్లీ ప్రభుత్వం జప్తుచేసింది

ఈ గేయంలో కైస్తవ మతానుయాయుల విశ్వాసాలకు భంగకరించేదేమో వుందని అధికారులు ప్రకటించారు.

ఈ గేయాన్ని గురించి ఉర్దూ సాహిత్య కర్తలు చెలరేగి సంప్రతించకుండా అధికారులే తమ మీది మిడి మిడి జ్ఞానంతో యిలాంటి చర్య తీసుకోవడం దారుణమని ప్రముఖ అభ్యుదయ రచయిత శ్రీ వజాత్ జహీర్ ఒక ప్రకటన చేశారు.

విరంజళి ప్రభువులు ఏసు ప్రభువును శిలువ కెక్కించారు. అయినా ఆయన వాణిని నొక్కివేయ లేకపోయారు. సర్వ మానవాళి ఆయన ప్రేమ సందేశాన్ని స్వీకరించింది అని మక్దుమ్ తమ గేయంలో చెప్పారు.

వరదల వల్ల నిరాశ్రయులైన వేలాది ప్రజలు

(1 వ పేజీ తరువాయి)

కర్నూలు నుంచి అధికారులకు చేరిన వార్త

రైళ్ళ రాకపోకలకు అంతరాయం నిన్నటి వరస్థితిలోనే వుంది విజయవాడ నుంచి వార్తే దుకు రైళ్ళు పోవటం ప్రారంభించాయి ఇటు గుంటూరు దాటి దొనకొండ వరకూ రైళ్ళు పోతున్నాయి.

అజిత్‌నగర్‌లో వాలుగు శవాలు బయట పడ్డాయి ఇంకా నీరు లాగిన తర్వాత మరి కొన్ని మరణ వార్తలు వినవచ్చు నంటున్నారు

అజిత్‌నగర్‌లో ఇళ్ళు కన్నులమీద ఎవ్వరూ లేరుగాని నీరు లాగడంతో ఎవరంతట వారే దిగి మొల లోతు నీళ్ళలో సామానులు బయటకు తెచ్చుకొంటున్నారు అక్కడనుండి ముత్యాలంపాడు సత్యనారాయణపురం వంతెన వరకూ జనసంప్రవాహంలా వస్తున్నారు. దారికి నంత మట్టుకు తమ సామాన్లు పెట్టిన వేను కొని తమ బంధువుల ఇళ్ళకో చేక పాకలల్లో ఏర్పాటుచేసిన క్యాంపులకో తరలి పోతున్నారు మునిసిపల్ ట్రాక్టర్లమీద కూడా జనాన్ని క్యాంపులకు చేరవేస్తున్నారు

రైలు కట్టమీద తమ సామానులతో వందలాది ప్రజలు కూర్చొని, ఇంకా కనబడని కుటుంబ సభ్యులకోసం ఆందోళన పడుతూ, తడిసిన బట్టలు పిండుకొని ఆరవేసుకొని, పోయినసామాన్లు పోగా, మిగతా సామానులు చేరవేసుకొని రేపటి సంగతి ఎలాఅని దిగాలుగా వున్నారు

బయట పడిన శవాల్లో జగన్నాథం భూషయ్య (50 సంవత్సరాలు), నడ్డు వని చేసే శ్రీమతి చోటీ (35 సంవత్సరాలు), నాగిపోగు వడుదాస్ (16 సంవత్సరాలు) రెండు సంవత్సరాల ఒక ఆడపిల్ల వున్నారు.

రైళ్ళ రాక పోకలు

విజయవాడ నీలాచలమధ్య రైల్వేలైన్లపై నీళ్ళు నిండిన అంతరాయాలు తొలగిందటం వల్ల విజయవాడ నుంచి వార్తేదుకు వరసగా మూడు రోజుల నుంచి ఇక్కడ కు వచ్చిన మెయిల్ ఒంటిగంటకు బయలుదేరి కలకత్తాకు వెళ్ళుతు దని రైల్వే అధికారులు చెప్పారు

విజయవాడ గుడివాడల మధ్య వచ్చే 48 గంటలలోనూ రైళ్ళు నడిచే అవకాశాలేదు

సెంట్రల్ రైల్వేపైన విజయవాడ కొండవల్లి మధ్య రైల్వే కట్టకు పైగా నీరు ప్రవహిస్తూంది ఈ దినం నాలుగు గంటలకు గాని ఏమీ చెప్పలేమని సెంట్రల్‌రైల్వేనుంచి వచ్చిన వార్త

మధ్య స్టేషన్లలో ఆగిపోయిన రైళ్ళల్లో ఉన్న ప్రయాణీకుల సౌకర్యార్థం భోజనం పొట్లాలు పంపామని రైల్వే అధికారులు చెప్పారు.

"కృష్ణ నీటి మట్టం"

నిన్న రాత్రి జనకట్టమీద 19.4 అడుగులు ఉన్న నీటి మట్టం, ఇవాళ ఉదయానికి 18-7 కు తగ్గింది. అస్థాయిలోనే మూడు గంటలు నిలిచి ఉన్నది. ఈరోగ కర్నూలు నుంచి వరద వార్నింగ్ రావటంతో రేపు సాయంత్రానికి 19 అడుగుల దాకే ప్రమాద పరిస్థితి ఏర్పడుతుందని అధికార వర్గాల వార్త

నీటి మట్టం ఈ స్థాయికివస్తే ఇప్పటికట్టను పట్టి పరిస్థితిలోనూ రక్షిం దలేము. కాబట్టి కృష్ణలంకలో వున్న 10 వేలమంది ప్రజానీకాన్ని బాగా చేయటమే మంచిదని ఉన్నతాధికారులు భావించి, బలవంతంగానైనా సరే ప్రజలను కృష్ణలంకనుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి ఏర్పాట్లలో నిమగ్నమై వున్నారు.

సహాయ కార్యక్రమాలు

విజయవాడలో వివిధ ప్రాంతాలలో ముఖ్యంగా అజిత్‌నగర్ ముత్యాలంపాడు ప్రాంతాల నుంచి చేరవేయబడిన ప్రజలంతా పట్టణంలోని వివిధ పాకలల్లో చేరారు.

కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసు, తదితర అనధికార సంస్థలు వారికి సహాయం చేస్తున్నారు. వారికి కావలసిన ఆహారం కోసం ఎన్నిబస్తాల బియ్యమైనా సరవరా చేయటానికి ప్రభుత్వాధికారులు సిద్ధంగా వున్నారు. అయితే వారంతా ఏయే పాకలల్లో, ఏయే భవనాల్లో వున్నారో ఎవరికీ తెలియదు కేంద్రీకృతంగా ఈ సహాయ కార్యక్రమం జరిపించటానికి అధికార్లు ఇప్పుడిపుడే ప్రయత్నం ప్రారంభించారు

కృష్ణలంక నుంచి ఖాళీచేసి వచ్చేవారికోసం అవసరమైన పాకలాల లన్నింటికీ కరంటు ఇచ్చి వాటిని కాంపులుగా మారుస్తున్నారు.

గుంటూరులో చిక్కుకొని పోయిన ముఖ్యమంత్రి విజయవాడకు ఈ మధ్యాహ్నానికి చేరుకుంటున్నారు. ఈ పాయంత్రమే ఆయన మద్రాసు వెళ్ళిపోతారు, కలెక్టరు ఇతర అధికారులు ఆయనతో వరద బాధితుల సహాయ కార్యక్రమాల గురించి సంప్రదిస్తారు.

బుడమేరు వరదకు గురయిన విజయవాడలోని అజిత్‌నగర్‌లో ఇప్పటికి అందిన వార్తల ప్రకారం నలుగురు చనిపోయారు 10 మంది జాడ తెలియటం లేదు చనిపోయిన నలుగురి శవాలు కనిపించాయి 25 మేకలు, రెండు గుర్రాలు చనిపోయాయి

అజిత్‌నగర్ కమ్యూనిస్టుపార్టీశాఖకుఅందిన సమాచారాన్నిబట్టి ఈ ప్రాణనష్టంతోపాటు 200 ఇళ్లు ఈవరద నీటిలోకొట్టుకుపోయాయి

మరొక 10 గేదెలు, ఐదు గుర్రాలు రెండు జాడకూడ తెలియటంలేదు. వరద తగ్గుముఖం పట్టడంతో ఇప్పటివరకు ఇళ్ళ పైకప్పులమీద నివసిస్తున్న కుటుంబాలవారు ఏరో అతికష్టం మీద నెమ్మదిగా ఇప్పుడిప్పుడే ఒడ్డుకు చేరుకుంటున్నారు

కృష్ణ వరద తగ్గుదల: తిరిగి పెరిగే సూచన

విజయవాడ సెప్టెంబరు 30

కృష్ణానది ఆనకట్టపై నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు నీటిమట్టం 16.9 అడుగులు వుంది గతరాత్రి 8 గంటలవేళ ఈ నీటిమట్టం 18.3 అడుగుల వరకు పెరిగి అక్కడనుండి తగ్గుముఖం పట్టింది అయితే ఈవేళ ఉదయం కర్నూలునుంచి ఇక్కడి పబ్లిక్‌వర్క్సు శాఖ అధికారులకు అందిన హెచ్చరిక ప్రకారం, మళ్ళీ కృష్ణవరద పెరిగే సూచనలు కన్పిస్తున్నవి.

ఎర్రకాల్వకు వరద

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 30

అధిక వర్షాలవల్ల తాడేపల్లిగూడెంవద్ద ఎర్రకాల్వకు విపరీతంగా వరద వచ్చింది. నంద మూరు ఆక్విడక్టువద్ద 30 అడుగులు నీరు ఉంది అనంతపల్లివద్ద 27.5 అడుగులు వుంది.

ఎర్రకాల్వకు రెండువైపులా ఉన్నగ్రామాలు వంటచేలు వరదనీటిలోమునిగి వున్నాయి చింతలపూడి పోలవరం అల్వారావుపేట కొవ్వూరుప్రాంతాలకు వెళ్లేబస్సులు కామవరపుకోట, అనంతవల్లి, లక్కవరం వరకూ వస్తున్నాయి రాజమండ్రి, విజయవాడ స్టీమరు చేట్రోలువద్ద ఆగింది తాడేపల్లిగూడెం, ఏలూరుమధ్య ఆర్ టి. సి ప్రత్యేకబస్సులు ఏర్పాటుచేశారు. తాడేపల్లిగూడెంలో 63 అంగుళాలువైగా వర్షంపడింది.

మంగళగిరి ప్రాంతంలో 10 వేల ఎకరాలపంటపొలం నీటమునక

మంగళగిరి సెప్టెంబరు 29

మంగళగిరి ఏరియాలో ఈ నెల 27 వ తేదీ రాత్రినుండి కుండపోతగా కురిసిన కుంభవృష్టి మూలంగా పదివేల ఎకరాల పంటపొలం నీట మునిగిపోయింది.

యర్రబాలెం నీరుకొండ కృష్ణాయపాలెం నవులూరు, జేతవూరి మున్నగు గ్రామాలకు చెందిన సుంట పొలాల్లో వున్న మెట్ట వరి, వేరుశనగ, మిర్చి తొన్న సజ్జ పైర్లు రెండు గజాల లోతు నీటిలో మునిగిపోయి వున్నాయి ఈ గ్రామాలకు సంబంధించిన ప్రాంతమంతా మహా సముద్రంవలె కనిపిస్తున్నది

కొండకోన ఓటెలమీద వున్న మెట్టవరి పైరు వరదనీటిలో తేలుతున్నది దీని పరిణామం రైతాంగానికి అళ్లకొలది రూపాయల మేరకు నష్టం సంభవించగలదని భావిస్తున్నారు

మందడం, కృష్ణాయపాలెం, నీరుకొండ బనవోలు, మల్కాపురం గ్రామాలకు బయట ప్రపంచంతో సంబంధం లేకుండాపోయింది. ఈ గ్రామాలతో సంబంధం పెట్టుకోవడం సడవలద్వారా మినహా వేరే అవకాశమేలేదు విపరీత వర్షంవల్ల మంగళగిరి ఎర్ర చెరువు తెగిన పరిణామం చెరువుపుచ్చి పొర్లి మంగళగిరి, దినకాలి మధ్య ట్రంక్‌రోడ్‌మీద సర్లాంగు పొడుగు అడుగులోతు నీరు ప్రవహిస్తూ వుంది.

ఈప్రాంతంలో కొన్ని చెరువులు డీగిపోయాయి. చిన కాకానిచెరువు ఏ క్షణంలో నైనా తెగడానికి సిద్ధంగావుంది.

చెరువులుతెగిన పరిణామం వంద ఎకరాలకు పైగా మాగాణి ఇసుక మేట వేసిందని భావిస్తున్నారు

పెదవడ్లపూడి నూతక్కి ప్రాంతాలలో అధిక వర్షాలవల్ల వసుపు, పొగాకుమళ్ళు మిరప నారుమళ్ళు, మెట్టవరి పూర్తిగా దెబ్బతిన్నది

మంగళగిరిలో వల్లపు ప్రాంతంలోని ఇండ్లు నీట మునిగివున్నవి ఒకటవ వార్డు, బ్రంకు రోడ్డు రైలు పట్టాల మధ్యని ఉన్న పేదల ఇండ్లలో సుమారు వందఇండ్లకుపైగాగజంలోతు నీట మునిగివున్నవి మట్టి ఇండ్లలో అధిక భాగం పడిపోయినవి.

తొలివార్తలు

కనీసం 15 నుండి 20 వేలమంది ప్రజలు విజయవాడలో ఈ వరద భీకరత్వంవల్ల నిరాశ్రయులయ్యారు

రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు గ్రామాలవేలన్నీ ఇప్పటికే మునిగిపోయి ఇక గ్రామాలలోకి నీరు ప్రవేశిస్తూంది.

రామవరప్పాడు రైల్వే స్టేషన్ దాదాపు మూడు అడుగుల లోతు నీటిలో ఉంది. రామవరప్పాడు-విజయవాడవద్ద అసలు రైలుకట్ట కనపడటం లేదు రైలు దాటిపై నాలు అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తుంది. స్టేషన్‌లో రెండు గూడ్సుబళ్ళు ముందుకు వెనక్కు వెళ్ళలేక ఆగిపోయాయి ఐదు రోజు. గుడివాడ నుండి నర్సాపురంనుండి వచ్చినబస్సు విజయవాడ దాటి రాలేదు. రామవరప్పాడు రైల్వేస్టేషన్ నిండ్రంగా గృహాలు నీటిలో తేలియాడుతున్నాయి విజయవాడ - ఏలూరురోడ్డు అనేక చోట్ల మునిగివుంది. కేసరపల్లివద్ద మూడుమైళ్ళు పోడవునా నీటిలో మునిగిపోయివుంది

ఐదారు, గుడివాడ రైలు మీదుగా విజయవాడ వచ్చే పాలు, పెరుగు నేటి ఉదయం రామవరప్పాడువద్ద దింపి బస్‌లలో విజయవాడ తీసుకొచ్చారు

గుడివాడ నుండి ఐదారు మాత్రం రైళ్లు వెడుతున్నట్లు తెలుస్తూంది.

విజయవాడ - రాయనపాడు, విజయవాడ-ఏలూరు, విజయవాడ - గుంటూరు లైన్లలో రైళ్ళు ఎక్కడికక్కడే నిల్చిపోయి వున్నట్లు రైల్వే డివిజనల్ కార్యాలయం అధికారులు చెబుతున్నారు

మీటర్‌గేజిలో గుంటూరువరకు బస్సు నడుస్తున్నవి. రైలు మార్గంపైగా నీరు ప్రవహిస్తున్నందువల్ల గుంటూరు - నరసరావుపేట గుంటూరు ఉమావర్ల సెక్షన్‌లో రైళ్లు నడవడం లేదు

రామవరప్పాడు వద్ద రైలు మీద 5-8 వర్లాంగుల మేరకు వరద పారుతూంది

బుడమేరు ముప్పుకు గురైన అజిత్‌నగర్ రైల్వే కాలనీ నుండి అక్కడివారిని తరలించే దుకు రైల్వే అధికారులు స్పెషల్ రైళ్ళు యేర్పాటు చేస్తున్నారు.

పూరీ-హైదరాబాద్ పాసింజర్‌నిలిచిపోయిన ముస్తాబాద్ స్టేషన్‌లో చిక్కుబడిన ప్రయాణీకులకు ఆహారం పొట్లాలు అందించే యేర్పాటు చేస్తున్నారు

పెరిశమ్యూనికేషన్లవల్ల సంబంధాలు తెగిపోవడంతో వార్తా పత్రికలు వార్తాసంస్థలు వరికి కూడా తీవ్ర ఆంతరాయం యేర్పడింది మద్రాసుతో మాత్రమే టెలిఫోన్ సంబంధం వుంది, అదీ మధ్య మధ్య చెడుకూవుంది.

విజయవాడ టెలిగ్రాఫ్ కార్యాలయంలోనికి నీరు ప్రవేశించింది. యంత్రాలు నీట మునిగి వున్నవి

ఈరోజు సగటు మూడు గంటల నుంది నగరంలో కూడా టెలిఫోన్ సంబంధాలకు అంతరాయం యేర్పడింది.

కృష్ణలంకకు ప్రమాదం

ఉదయం కంటే సాయంత్రానికి కృష్ణలంకకు కృష్ణ నీటివరదవలన ప్రమాదం హెచ్చింది, ప్రజలు కాళీచేస్తున్నారు కృష్ణలంక ప్రమదాలపురం రైల్వేవు పేటలలో నీరుపల్లి నీటిలో మునిగిఉన్నాయి

నిర్లక్ష్యం

(1 వ పేజీ తరువాయి)

నివారణకు ప్రభుత్వం యింతవరకు యెలాంటి చర్యలు తీసుకోలేక పోయింది దీని దుష్ఫలితం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలపై కన్పిస్తున్నది గతవర్షాయం వరదలు వచ్చినప్పుడు యీ యేటిమీద ఒక రిజర్వాయర్ ఒక డైవర్షన్ ఛానల్ నిర్మించాలని నిపుణులు చెప్పారు వారి సూచనలు పూర్తిగా అమలు జరగలేదు డైవర్షన్ ఛానల్ ఒకటే యేర్పడ్డాయింది. ఇందులో 7 500 క్యూసెక్కుల నీరు మాత్రమే పోతుంది. ఇది అరకొర్వల్పం. గత సంవత్సరం 23 వేల క్యూసెక్కుల నీరు వచ్చింది. ఇది 35000 క్యూసెక్కుల వరకు వుండవచ్చు కాబట్టి యీ డైవర్షన్ యేర్పాటు మాత్రమే వరద నివారణకు సరిపోదు

పూర్తి వరకాన్ని అమలు చేయకుండా యీ కొద్ది యేర్పాటులో ప్రభుత్వ సంతృప్తిపడి పూరుకున్నది.

కృష్ణలంక విషయంలో కూడా ప్రభుత్వం యిలాంటి నిర్లక్ష్యాన్నే చూపించింది. ఈ ప్రాంతంలో నడికి పక్కా కట్ట నిర్మించబడలేదు ఇందుకు 50 లక్షలకు మించి అవ్వు అయివుండేదికాదు.

ఈ ప్రాంత ప్రజలపట్ల ప్రభుత్వం చాలా నిర్దాక్షిణ్యత చూపింది. వారివల్ల తన కార్యక్రమం విస్మరించింది.

బుడమేరు వరద నివారణ పథకాన్ని సమగ్రంగా అమలు జరిపించేటందుకు, కృష్ణానదికి పై అడ్డుకట్ట నిర్మించేటందుకు ప్రజలంతా గట్టి ఆందోళన జరపాలని కోరుతున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యమే యీ దీనస్థితి పరిస్థితి కంతటికీ కారణం.

విజయవాడ, సెప్టెంబరు 28

కైరోలో అక్టోబరు మొదటి వారంలో జరుగబోవు అలీనరాజ్యాల మహాసభలో కాంగ్రెసు పాల్గొనగలదని కాంగ్రెసు అలీనరాజ్యమేనని చెబుతూ ప్రధాని షాంబే నేడొక ప్రకటన చేశారు.

స్వరణ్ సింగ్ కైరో పయనం

బొంబాయి సెప్టెంబరు 30

తటస్థ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకుగాను భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ నుండి కైరోకు బయలు దేరారు.

వచ్చేనెల మొదటి వారంలో జరిగే తటస్థ దేశాల శిఖరాగ్ర సభ ఎజెండాను తయారు చేసేందుకు రేపు కైరోలో విదేశాంగమంత్రులు సమావేశమవుతున్నారు

ఇప్పటికప్పుడే కాంగోడియా, క్యూబా విదేశాంగమంత్రులు కైరోకు చేరుకున్నారు కాంగో ప్రధాని షాంబే తనదేశ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారట.

శ్రీ స్వరణ్‌సింగ్‌తోపాటు మరో ముగ్గురు ప్రతినిధులు వెళుతున్నారు

తమ్మి లేరు

(1 వ పేజీ తరువాయి)

చేయిందారు.

తెల్లవారుయాము 2 గంటల ప్రాంతంనుంచీ ఏరు బాగాపొంగడం ప్రారంభమైంది త్వరత్వరగా వరద స్థాయి పెరిగి రోడ్లపైనీటిమట్టం పెరగడంవల్ల రెండు గంటలలో అనేక ప్రాంతాలు మునిగిపోయాయి లారీలు, బస్సులు తిరగడానికి వీలుకాలేదు

వరద బాధితులకు మున్సిపల్ హైస్కూలు తదితర ప్రాంతాలలో వసతి కల్పిస్తున్నారు.

ఏలూరు, పవర్‌పేట స్టేషన్ల మధ్య రైలు పట్టాల మీదుగా గజలోతు నీరు వెళుతున్నందున రైళ్ళరాకపోకలను నిలిపివేసారు. వాల్తేరు వైపునుండి వచ్చే రైలు ఇండ్లు ఏలూరు స్టేషన్‌లో ఆగిపోయాయి

విజయవాడపోయే రోడ్డు బుడమేరు వరదలో మునిగింది. తమ్మిలేరు వరదవల్ల జంగారెడ్డిగూడెం వైపుపోయే మార్గం మునిగిపోయింది అలాగే తాడేపల్లిగూడెంవైపు రాకపోకలు నిలిచిపోయాయి. పరిణామంగా పెరిఫోన్ సంబంధాలు మినహాయిస్తే ఏలూరుకు మిగతా ప్రాంతాలలో సంబంధాలు తెగిపోయాయని చెప్పవచ్చు.

స్టేట్ బ్యాంకు, మున్సిపల్ ట్రావెలర్స్ బంగళా, చర్చిమిషన్ ఆవరణలు అరడుగుల నీట మునిగివున్నాయి

తమ్మిలేరు వరదవల్ల ఏలూరు కాల్వకు గుణదల సమీపంలో గండిపడి వరద నీరు ఏలూరు కాల్వలోకివచ్చి విజయవాడ బందరు రైలుమార్గం ముంచివేసి రైలవేకాల్వలోకివచ్చి పడింది. దీనివల్ల బుడమేటి వరదముట్టంలో ఏలూరు, రైలవే కాలువ నీటి మట్టాలుఏకమై గుణదల దగ్గర ఏలూరు రోడ్డు పలువు ప్రాంతాలన్నీ నీట మునిగాయి మాదవరం వల్లపు ప్రాంతాలుకూడ నీట మునిగాయి

గుణదల పెట్రోల్ డగర యిళ్లలోకి మోకాలిలోతు నీరు ప్రవేశించింది. రోడ్డుకు కుడివైపునున్న లయోలా కాలేజీకి వెళ్లేరోడ్డు సాయంత్రానికి మోకాలిలోతునీళ్ల లోమునిగింది గుణదల సెంటర్‌లో హోటళ్లలోకి కూడా నీరు వచ్చింది. కాలేజీ విద్యార్థులు ఆ నీళ్ల ల్లోంచి పడుతూ లేస్తూ భోజనాలకు వెళ్లాలి లయోలా కాలేజీఆవరణ ఆస్థలం జలమయమైనాయి మధ్యాహ్నం భోజనాలు చేసేవాళ్లు మోకాలిలోతు నీళ్ళలో మునిగి ఉండటంతో అల్లాగే వెంటీలమీద కూచుని భోజనాలు చేశారు. తరగతుల విద్యార్థులు చాలామంది తడిసిన దుస్తులతో అల్లాగే తరగతుల్లో కూచున్నారు

గుణదలవద్ద విశాలాంధ్ర కార్యాలయంఎదుట కొండఎక్కి చూస్తే ఉత్తరంగా కొండలవరకు ఏకసముద్రంవలెకనబడుతూంది సత్యనారాయణపురం రైల్వేకాలనీ అంతా మునిగిపోయినందున అక్కడిరైల్వేఉద్యోగుల కుటుంబాల్ని ప్రత్యేక రైలుపై పట్టణంలోకి తీసుకొని వస్తున్నారు అజిత్‌నగర్ నుండి రైలుకట్ట వద్దకు తీసుకొని వచ్చినవారికి కూడా పట్టణంలోకి రైలుద్వారా తీసుకు రావడానికి ప్రత్యేక సౌకర్యం చేస్తున్నారు

కస్తూరిబాయి పేటలో శ్రీ కూచింపూడి సత్యనారాయణరాజు ఆ పేటలో అధికోవర్షాల వల్ల ఇళ్ళు జలమయమైన నైతా పాకలలోని వారికి ఒక బస్తా బియ్యం సహాయంగా యిచ్చారు. దాదాపు 100 కుటుంబాలకు పంచారు

విజయవాడ నుండి నేటి సాయంత్రం బందరువైపు వెళ్ళేబస్సులు తిరిగివెడుతున్నాయి గుడివాడ భీమవరం వైపువెళ్ళే బస్సులుకూడ బయలుదేరాయి కాని చివరికంటా వెడుతున్నదీ లేనిదీ తెలియదు బస్‌లు గుంటూరు కూడ వెడుతున్నాయి

కాని గుంటూరుకు రెండు మైళ్ళ ఇవతల వరద నీటితో రోడ్డు మునిపోయినందున అవతల వేరే బస్‌రవాణా ఏర్పాటు చేస్తున్నారు ఈ రెండు మార్గాలుతప్ప విజయవాడ నుండి ఏ దిక్కునకు బస్‌లు వెళ్ళడంలేదు.

రైళ్ల రాకపోకలు

విజయవాడ - గుంటూరు వైపు, విజయవాడ - మద్రాసు వైపుతప్ప మొత్తం రైళ్ళ రాకపోకలన్నీ ఇంకా నిలిచిపోయి ఉన్నాయి

మద్రాసు నుండి ఢిల్లీ వెళ్ళవలసిన రైళ్ళు వేరే మార్గాల మీదుగా మళ్ళిస్తున్నారు. అదే విధంగా కలకత్తా నుండి వచ్చే రైళ్ళను రాయపూర్ నాగపూర్ మీదుగా మళ్ళిస్తున్నారు మిగతా రైళ్ళు వాల్తేరు నుండి రాజమండ్రి

LENIN'S PRINCIPLES AND STANDARDS OF PARTY LIFE

By **L SLEPOV.**

★

All Party units in India are to-day bestowing their attention on the resolution of the Central Executive of the C P I calling for increasing the membership of the Party, basing on the recent successes achieved inleading various mass campaigns

This pamphlet deals with the principles of organisation and standards in party life, elaborated by Lenin They are not local or national, but universal in character

This hand book serves as an invaluable Guide in dealing with the problems of enrolment, renewal and rectification of Party members during the coming few months.

An indispensable book for all Party organisers in all levels

Pages 66 Price Rs. 0-19 p-

(Postage Extra)

Available at

VISALAANDHRA PUBLISHING HOUSE

Visalaandhra Buildings, Vijayawada-4

VISALAANDHRA BOOK HOUSE,

Sultan Bazar, Hyderabad

రేడియో

శుక్రవారం, అక్టోబరు 2
శక 1886 ★ ఆశ్వయుజ 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుభోదయం, ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45 హైదరిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె వా: 7-15 ఈ నెల పాట; 7-20 గాంధీ మొరము 7-45 వీణ 8-00 అం వా: 8-15 హైదరిలే; 8-30 హైదరలే 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - వినోదాల వీరయ్య 1-00 స్త్రీల కార్యక్రమం 1-40 హిం వా: 1-50 తె. వా: 2-0 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 హైదరిలే 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా 7-15 గ్రామస్థులకు 7-30 జయభేరి - రూపకం- మ. రిలే, 7-45 సంగీత కచేరి- మ. రిలే 8-00 హైఎ వలె; 9-15 జరుగుతున్న సంఘటనలు 9-30 హైఎ వలె; 10-15 నాదస్వరం 10-30 హైఎ వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా 6-45 మ ఎ వలె; 7-00 తె వా: 7-15 సంగీత మంజరి; 7-30 నాదస్వరం; 8-00 అం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 గాంధీ, సెహగా ప్రత్యేక రూపకం - తమిళం తి రిలే; 1-00 మాదర్ నిగస్సి - స్త్రీలకు 1-30 అం వా: 1-40 గీతమంజరి; 1-50 తె. వా 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ - తమిళం; 6-35 రాజీరఘుపతి; 7-00 తె. వా; 7-15 ఇతర ప్రాంతసంగీతం 7-30 జయభేరి రూపకం - తెలుగు; 7-45 పాల్వాల్ తె వి నారాయణస్వామి 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-30 మద్రాసులో పెద్ఫెర్ వచ్చు - ప్రసంగము; 9-40 విరామ సంగీతం; 9-45 పాశ్చాత్య సంగీతం; 10-30 అం. వార్తలు; 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - బి

కడప
265.1 మీ (1130 కిలోసై)
విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)

పాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (7355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైఎ వలె; 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)
8-00 హైఎ వలె 9-00 సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 12-30 హైఎ వలె 2-10 దాసస్వరం; 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 హైఎ వలె 6-20 గ్రామస్థులకు 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు 7-30 జయభేరి - రూపకము 7-45 కర్ణాటక సంగీత కచేరి- మ. రిలే 8-00 హైఎ వలె; 9-15 జరుగుతున్న సంఘటనలు 9-30 హైఎ వలె; 10-15 నాదస్వరం 10-30 హైఎ వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం వా: 6-45 మంగళ ఐతిశేత గాంధీయుగం 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 సంకీర్తనం; 7-20 మి. రిలే; 7-45 జయాల్; 8-00 అం. వా: 8-15 భక్తిపాటలు 8-30 నాదస్వరం; 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 మి. రిలే 1-00 మి. రిలే; 1-40 హిం వా: 1-50 తె వా; 2-00 చిత్రసీమ; 2-10 ఉ వా: 2-20 కయోలిన్ - నిలయ విద్వాంసులు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 హైదరిలే; 7-00 తె. వా: 7-15 హైదరిలే; 7-30 వా దీప్రసంగం; 7-45 హైదరిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా 9-15 ఉ వా: 9-30 మి. రిలే; 10-15 జయాల్; 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

మార్క్సిజం — లెనినిజం అనగా ఏమిటి ?
స్వయంగా చదవండి !

కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక - మార్క్స్, ఎంగెల్సు	రు 0—20
విలువ, శ్రమ - మార్క్సు	0—25
కూలిపని : పెట్టుబడి - మార్క్సు	0—15
వలసవిధానం వ్యాసావళి - మార్క్సు ఎంగెల్సు	2—00
సోషలిజం : ఊహాజనితమూ, శాస్త్రీయం - ఎంగెల్సు	0—50
కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగ యంత్రాల పుట్టుక - ఎంగెల్సు	0—75
"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం - లెనిన్	0—60
రాజ్యాంగయంత్రం, విప్లవం - లెనిన్	0—31
సామ్రాజ్యవాదం: పెట్టుబడిదారీ విధానపు అత్యున్నతదశ - లెనిన్	1—00
గ్రామీణ పేదలకు - లెనిన్	0—13
రాజ్యాంగయంత్రం - లెనిన్	0—07
మార్క్సిజం యొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు లెనిన్	0—13
ఏం చేయాలి ? - లెనిన్	1—00

పోస్టేజి అదనం
ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 4
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు - హైదరాబాద్

ADMARK-64

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ సెప్టెంబరు 30

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్‌వారి రెక్టరు 20-9-64న అందజేసిన ఉత్పత్తి దారులనుండి కొనగోలు చేయబడిన టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220¼ పౌనులు)

ధాన్యం

నంబర్లు: విజయవాడ	రు. 35-25	47 00
" కాకినాడ	36 00	48 00
" చిత్తూరు	42 00	56 00
అక్కుర్లు: విజయవాడ	34 25	45 67
" తాడేపల్లిగూడెం	30 79	41 05
" కాకినాడ	33 25	44 33
" అముదాలవలస	34 00	45 33
సన్నకృష్ణకాటుకలు:		
తాడేపల్లిగూడెం	32 67	43 56
సన్నాలు అముదాలవలస	35 25	47 00
మొలకొలుకులు నెల్లూరు	38 37	51 16

మిల్లు బియ్యం

నంబర్లు: విజయవాడ	రు.	69 00
" కాకినాడ		69 00
అక్కుర్లు: విజయవాడ		64 00
" తాడేపల్లిగూడెం		64 00
" కాకినాడ		64 00
" అముదాలవలస		64 00
సన్నకృష్ణ కాటుకలు:		
" తాడేపల్లిగూడెం		65 00
నంబర్లు: చిత్తూరు		81 00
" కాకినాడ		—
సన్నాలు: అముదాలవలస		69 00
మొలకొలుకులు: నెల్లూరు		77 00

పేరుశనగ

కాయలు	విజయవాడ	95 00
"	నంద్యాల	102 50
"	ఆదోని	96 25
"	విజయనగరం	—
పప్పు	విజయవాడ	195 00
"	నంద్యాల	295 00
"	ఆదోని	—
"	విజయనగరం	320 00

ఆముదాలు

కందులు: విజయవాడ	రు.	98 00
" గుంటూరు		100 00
" అముదాలవలస		92 47
మినుములు: విజయవాడ		76 00
" గుంటూరు		80 00
" అముదాలవలస		59 13
పెసలు: విజయవాడ		84 00
" గుంటూరు		86 00
" అముదాలవలస		91 39
శనగలు: విజయవాడ		105 00

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	65 00
నంద్యాల:	పచ్చవి	69 00

బెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	100 00
"	మూడవరకం	82 50
చిత్తూరు	మొదటిరకం	80 32
"	మూడవరకం	62 00

జీడిపప్పు

మోరి: అమెరికన్‌రకం	రు.	691 00
" దేశవాళి		659 00
" బద్దలు		555 00
" ముక్కలు		441 00

మిర్చి

జి2 ఒకటవ రకం గుంటూరు		170 00
జి రెండు 2వ రకం "		165 00
జి2 దర్శ రకం "		—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	605 00	615 00

కొబ్బరికాయ

(వెయ్యింటికి ధరలు)

	కొత్తవి:	పాతవి
విజయవాడ:	165 00	245 00
రాజమండ్రి	170 00	210 00
పాలకొల్లు	166 00	220 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు. 140 00
"	కొమ్ములు	157 50
"	దుంపలు	125 00
కడపలో	కొమ్ములు	141 00
"	దుంపలు	120 00

జవపనాక

విజయనగరం	మొదటిరకం	80 00
	రెండవరకం	74 66
	మూడవరకం	69 33

అధిక ధరలకు నిరసగా 25 న ప్రొద్దుటూరులో సంఘీభావ హర్తాళ్

8 వేల మందితో బహిరంగ సభ

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 23

అధికధరలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 25 తేదీన కడపజిల్లా ప్రొద్దుటూరులో ఐక్య ఆహారకమిటి ఆధ్వర్యాన హర్తాళ్ జయప్రదంగా జరిగింది. జిల్లాలో ప్రధాన వ్యాపార కేంద్రమైన ప్రొద్దుటూరులో వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయింది. ఐక్య ఆహారకమిటి నాయకులు ఉపన్యసిస్తూ వట్టణంలో వ్యాపార సంస్థలన్నీ సమావేశమై హర్తాళ్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అపాయంత్రం 3 గంటలకు రామేశ్వరంనుంచి పూరేగింపు ప్రారంభమై ముఖ్యవీధులన్నిటా తిరిగి మున్సిపల్ ఆఫీసుదగ్గర మైదానంలో బహిరంగ సభగా మారింది. సుమారు 8 వేల మంది ప్రజలతో సభామైదానం నిండిపోయింది. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ తిరుపాలరెడ్డి గారు అధ్యక్షత వహించారు. జిల్లా సంయుక్త పోషక్ పార్టీ కార్యదర్శి శ్రీ పైడి మర్రి సుబ్బారాయుడు జిల్లాయువజన నాయకులు శ్రీ బి సుబ్బారెడ్డి జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డిగార్లు సభలో ఆహార సమస్యపై ప్రభుత్వ విధానాలను ఖండించారు.

గిద్దలూరు

కర్నూలుజిల్లా గిద్దలూరులో తాలూకాకమ్యూనిస్టు సమితి, తాలూకా రైతు సంఘం పిలుపునందుకొని ఈ నెల 25 న అధిక ధరలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన జరిగింది

తొన్నకోరలు వరినాట్లు కొద్ది కోతలు వల్ల పనులు ఎక్కువగా యున్నప్పటికి 200 మందితో ఊరేగింపు జరిగింది. అధిక ధరలు తగ్గించాలనీ, టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలనీ, బ్యాంకులను జాతీయం చేయాలనే నినాదములతో తాలూకా ఆఫీసులో ప్రవేశించారు అక్కడ 500 మంది హాజరైనారు తహశీల్దారుకు, కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తుపాకుల బసవయ్య, శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్యయస్ బాలయ్య శ్రీ యస్ నారాయరెడ్డిగార్లు మెమొరాండం సమర్పించారు. ప్రతి పంచాయితీకి ఒక చౌకడిపో తెరువడం సాధ్యంకాదని జిల్లాలో 40 చౌకడిపోలు తెరువాలని నిర్ణయించుకొనగా గిద్దలూరు తాలూకా కంటకి గిద్దలూరులో ఒకటి మాత్రం తెరువాలనుకున్నామనీ కాని రాష్ట్రప్రభుత్వంజిల్లాకునెలకు 18వందలబస్తాల ఆహారపదార్థాలు సప్లయి చేస్తానని నెలకు 80 బస్తాలు మాత్రమే సప్లయిచేస్తున్నారని అందువల్ల ప్రతిపంచాయితీకి ఒక చౌకడిపో సాధ్యం కాదని అన్నారు అయినా పై అధికారులకు తెలుపుతానని చెప్పారు.

ప్రస్తుతం 1 రూ 1 పడి జొన్నలు 1-50 కి 1 పడి బియ్యం దొరుకుతున్నాయని ముందు ముందు పరిస్థితులు ఇంకా భీకరంగా యుంటాయని ప్రజలు ఆందోళన పడుతున్నారని శ్రీ బసవయ్యగారు అయనకు తెలిపారు

ఆదోని

"దేశవ్యాపిత హర్తాళ్ సందర్భంగా కర్నూలుజిల్లా ఆదోని పట్టణంలో ప్రజాఆహార కమిటి బహిరంగసభ ఏర్పాటు చేసింది.

సభకు శ్రీ ఎస్ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు సభకు దాదాపు 2 వేల మంది ప్రజలు హాజరయ్యారు

శ్రీ కె, ఆంజనేయులు శ్రీ ఉల్లిగడ్డల పీరన్న శ్రీ ఎస్ రామకృష్ణారెడ్డి (అడ్వొకేట్) శ్రీ ఆర్. సి. మల్లికార్జునగార్లు జిల్లలో నివమిస్తున్న ఆహార సమస్యను వివరించారు

రాయదుర్గం

అనంతపురంజిల్లా రాయదుర్గం తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమున దాని కార్యదర్శి శ్రీ ఎం చంద్రకాంతనాయుడు నాయకత్వం వహించగా 1500 మంది ప్రజలు అధికధరలకు నిరసనగా ప్రదర్శన జరుపుకుంటూ 25వ తేదీన తాలూకా ఆఫీసుకు వెళ్ళి కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించారు అందులోని విషయాలను పైవారికి వ్రాసి పంపగలనని, గ్రామంలో చౌకధాన్యం డిపోలకు విరివిగా ఆహార పదార్థాలు సప్లైయి చేయించగలనని ఆయన సమాధానం చెప్పారు తరుగు జిల్లా అయిన అనంతపురం జిల్లా నుండి ఆహార పదార్థాలను మైసూరు తదితర ప్రాంతాలకు రవాణా కాకుండా ఆరికట్టమని శ్రీ నాయుడుకోరగా పుత్తడుపురాగానే గట్టి చర్యలు తీసుకోగలమన్నారు ఆ సాయంత్రం రాజీధర్మం మైదానంలో శ్రీ భూరే శీద్దప్ప, అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది శ్రీ న్యూడం పూలెప్ప, శ్రీ కుణి చిన్నబసణ్ణ శ్రీ చంద్రకాంత నాయుడు తదితరులు మాట్లాడారు.

డోర్నకల్‌లోనిరశనదీక్ష

డోర్నకల్ యువజన సంఘం సభ్యులు నలుగురు శ్రీయుతులు గుండి మల్లికార్జునరావు యం రంగారావు, యాదగిరి, యం. నాగభూషణరావుగార్లు అధిక ధరలకు విరసనగా ఈనెల 26 న ఉదయం నుండి సాయంత్రం వరకు నిరాహార దీక్షను సాగించారు

నాగాయిలంక

కృష్ణాజిల్లా నాగాయిలంకలో 25 వ తేదీన అధికధరలకు విరసనగా హర్తాళ్ జరిగింది

రాయచోటిలో బియ్యానికి కటకట

వేయిమంది ప్రజల ప్రదర్శన

రాయచోటి సెప్టెంబర్ 29

కడప జిల్లా రాయచోటిలో ఆహార పరిస్థితి విషమించుతూ వుంది.

విన్న 62 పైపన చొప్పున అమ్మే ముతక రకం బియ్యం దుకాణాలలో లేక ప్రజలు కడగట వడ్డారు.

వేయిమంది ప్రజలు వీధుల్లో ప్రదర్శన జరిపి యీ పరిస్థితిని తాసిల్దార్‌కు డిప్యూటీ కలెక్టర్‌కు వివరించారు

రాయచోటి కమ్మర్షియల్ టాక్సు ఆఫీసు దగ్ధం

రాయచోటి, సెప్టెంబరు 29

స్థానిక కమ్మర్షియల్‌టాక్సు కార్యాలయంలో యీ రోజు అగ్నిప్రమాదం జరిగింది. దుండగులెవరో యీ పని చేసివుంటారనుకుంటున్నారు అసిస్టెంట్ కమ్మర్షియల్ టాక్సు ఆఫీసుకు సంబంధించిన పైళ్లు, వర్తీదుపు దగ్ధమైపోయింది రిజర్వు పోలీసులను పిలిపించారు 40 మంది వ్యక్తులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు

హైద్రాబాద్‌లో దాదూ కార్యక్రమం

జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు ప్రముఖుల విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 29

దక్షిణాఫ్రికా జాతీయ నాయకులు డాక్టరు వైఎమ్ దాదూ తెనిమార్క్సు అక్టోబరు 1 వ తేదీన ఢిల్లీనుంచి ఇక్కడకు వస్తున్నారు

ఆ రోజు ఉదయాన బేగంపేట విమానాశ్రయంలో మన స్వాగతం ఏర్పాటుచేయబడుతున్నది.

వేర్వేర్ ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్ష విధానానికి వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని వివరించడానికి డాక్టరు దాదూ తెనిమార్క్సులు ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నారు.

అక్టోబరు 1 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు ఎస్టేషన్ గ్రౌండ్సులో దక్షిణాఫ్రికా నాయకులకు ఎన్నో సభలు ఏర్పాటు చేశారు. వారు అక్టోబరు 2 వ తేదీ రాత్రి హైదరాబాద్ నుంచి వెళ్ళిపోతారు.

హైదరాబాద్ మేయర్ అధ్యక్షతన పుర ప్రముఖులతో కూడిన ఆహ్వానసంఘం ఏర్పడింది

దక్షిణాఫ్రికా ప్రజల పోరాటంపట్ల హైద్రాబాద్ పౌరుల బహిరంగ వ్యక్తంచేసే రీతిగా దక్షిణాఫ్రికా జాతీయ నాయకులకు మన స్వాగతమివ్వాలని విజ్ఞప్తిచేస్తూ పురప్రముఖులు నేడొక సంయుక్త ప్రకటనజారీచేశారు. ప్రకటనపై మేయరుశ్రీయామారావు కూజీ మేయరు ఆఫ్రేషియన్ బహిరంగ మహాసభ ఆధ్రభాష అధ్యక్షులు శ్రీ వేదవ్రతశాస్త్రి దుసాజ్, శాంతి సంఘ నాయకులు శ్రీనివాసంహోటల్ జాతీయ మండలి లో ప్రతిపక్ష నాయకులు శ్రీ మగ్దూం, పార్లమెంటు సభ్యులు శ్రీ కె, వి రఘుసూదనరెడ్డి న్యాయవాదులు శ్రీయుతులు ఎ. గంగాధరరావు రావి సుబ్బారావు మనోహర్‌రావ్ పాల్గొనినట్లికా సంపాదకులు శ్రీ అబిడ్ అలీ తదితరులు సంతకం చేశారు.

దక్షిణాఫ్రికాలో వేర్వేర్డు ప్రభుత్వంసమితి ప్రణాళికను, మానవ హక్కుల ప్రకటనకు విరుద్ధంగా వందలాది ప్రజలను ఏ విధంగా బందిఖానాలలో బంధించి చిత్రహింసల పాల్జేస్తున్నదీ ఆ ప్రకటనలో వివరించారు.

దక్షిణాఫ్రికా ప్రజల పోరాటానికి భారత ప్రజల బాసటగా నిలిచారని విరూపించే వీలుగా దక్షిణాఫ్రికా జాతీయ నాయకులకు స్వాగత, సన్నాహాలు జరపాలని దక్షిణాఫ్రికా జాతీయ పోరాటానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని దాదూ మార్క్సుల పర్యటన కార్యక్రమంలో పాలుపంచుకుని ప్రజలు పాల్గొనవలసిందిగా ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆ పర్యటనలో విజ్ఞప్తిచేశారు

దక్షిణాఫ్రికాపై ఆంక్షలకొనసాగింపు

శ్రీ చక్రవర్తి ప్రకటన

బరాస సెప్టెంబరు 28

దక్షిణాఫ్రికాతో భారతదేశం సంబంధాలు పెట్టుకోదనీ, అక్కడి జాతివివక్షణ విధానాన్ని నిర్మూలించే దర్యాప్తు సమయం వరదడంలో ఇతర దేశాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొని పనిచేస్తుందనీ నేడు భారతదేశం పునరుద్ఘాటించింది

జాతివివక్షణ ప్రత్యేక కమిటీ భారత రాష్ట్రపతికి వ్రాసినలేఖకు సమాధానంగా బరాసలో భారత ప్రతినిధి శ్రీ టి ఎన్ చక్రవర్తి యిచ్చిన ఈ ధృవీకరణ నేడిక్కడ అసెంబ్లీ తరపున ప్రకటించబడింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంమీద ఆర్థికంగానూ రాజకీయంగానూ నిషేధాలను ప్రారంభించిన మొదటిది భారతదేశమేనని చెప్తూ గత మే నెలలో భద్రతా సంఘంలో ఆ సమస్యపై చర్చ జరిగినపుడు భారతదేశం నిర్వహించిన పాత్రను దానిలో పేర్కొన్నారు

దక్షిణాఫ్రికాతో భారతదేశానికి దౌత్య సంబంధాలుగాని వ్యాపారాది సంబంధాలుగాని లేవు ఈవిషయంలో బరాసచేసినతీర్మానాలన్నింటినీ మేము పూర్తిగా అమలు జరచాము దక్షిణాఫ్రికాతో ఏవిధమైనసంబంధాలు పెట్టుకోము ఇతర రాజ్యాలూ ప్రత్యేకోపసంఘమూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న అనీతికరమయిన అమానుషమయిన జాతి వివక్షణ విధానములను నిర్మూలించేటందుకు దక్షిణాఫ్రికాలోని ప్రజలందరకూ న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం, మర్యాదలను కూర్చేందుకు తీసుకొనే తర్యలన్నింటికీ సహకారం ఇస్తుంది.

"నా హయాంలో కేరళ తిరుగుబాటుదార్లు కాంగ్రెసులోచేరవీల్లేదు"

కామరాజ్ స్పష్టీకరణ

అలెప్పీ సెప్టెంబరు 28

కేరళలో శంకర్ మంత్రివరంపై తిరుగుబాటుచేసి, క్రమశిక్షణా చర్యలకు గురైన తిరుగుబాటు కాంగ్రెసు జాతీయ అధ్యక్షులుగా వున్నంతకాలం కాంగ్రెసులో చేరడానికి వీలు వుండదని శ్రీ కామరాజ్‌నాడార్ నేడిక్కడ స్పష్టంచేశారు.

తిరుగుబాటుదార్లను తిరిగి కాంగ్రెసులో చేర్చుకోవాలని కోరుతూ ఇక్కడి కాంగ్రెసు వాదులు కొందరు శ్రీనాడార్ వద్దకువెళ్ళగా ఆ రాయబారవర్గానికి శ్రీ నాడార్ పై సమాధానం యిచ్చారు

బారములాలో రెండు చిన్న పేలుళ్లు

శ్రీనగర్ సెప్టెంబరు 28

కాశ్మీరులో వరిహద్దు ప్రాంతంలో గల బారములా పట్టణంలో నేడు రెండు చిన్న పేలుళ్ళు సంభవించాయి వీటివల్ల జన నష్టం యేమీ జరగలేదు

ఈ పేలుళ్ళకు బాధ్యులైన వారిని పట్టుకోవడానికి అధికారులు ప్రస్తుతం కృషి చేస్తున్నారు.

అన్నాలూయీ స్ట్రాంగ్ గ్రంథంపై నిషేధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29

అన్నాలూయీ స్ట్రాంగ్ రచించిన టిబెటన్ ఇంటర్వ్యూస్ అనే గ్రంథాన్ని భారతప్రభుత్వం నిషేధించింది. ఈ గ్రంథం పెకింగ్‌లో అచ్చు అయింది.

ఈ పుస్తకాన్ని అమ్మడం, పంచడం, దీనిలోని భాగాలను ప్రచురించడం, అనువదించడం శిక్షార్హమైన దర్యలు కాగలవని హెచ్చరిస్తూ కేంద్రప్రభుత్వం నేడొక ప్రకటన జారీ చేసింది

ఎవరివద్ద నైనా ఈ గ్రంథం వుంటే దానిని వెంటనే పోలీసులకు అప్పజెప్పాలని ఆ ప్రకటనలో వివరించారు.

మలేషియాలో జకార్తా అనుకూల రహస్య సంస్థ

టుంకూ ప్రభుత్వ ఆరోపణ

కౌలాలంపూర్, సెప్టెంబర్ 28

మలయాలో ఇండోనేషియా అనుకూల రహస్య సంస్థ ఒకటి పీర్చడి పనిచేస్తున్నదని దాని సంబంధించిన ఏడుగురు యువకులను కౌలాలంపూర్‌లో ఎట్టుకొన్నామని, వారందరు మలయా జాతీయులేనని మలేషియా ప్రభుత్వం నే దిక్కడ ప్రకటించింది.

మలయాలో ఇండోనేషియా గెరిల్లాలను పట్టుకోవటం కోసం దక్షిణ మలయా ప్రాంతంలో గాలిస్తున్న న్యూజిలాండ్ సైనిక దళాన్ని ఉపసంహరించినట్టు నే దిక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

ఏకవ్యక్తి కమిషన్ పేకమిషన్ నిర్ణయాలను తిరగదోడడానికి కాదట

రాజ్యసభలో శ్రీ భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కడువుతత్యం పెంపుదల విషయమై పరిశీలన జరపడానికి ప్రభుత్వం ఏక వ్యక్తి కమిషన్‌ను నియమించడం పేకమిషన్ నిర్ణయాలను సూత్రాలను త్రోసిరాజని మార్పులు సూచించాలనే ఉద్దేశ్యంతో కాదని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బి ఆర్ భగత్ నేడు రాజ్యసభలో చెప్పాడు

ఏకవ్యక్తి కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వోద్యోగులు పూర్తిగా బహిష్కరించిన దృష్ట్యా ఉత్పన్నమైన పరిస్థితిపై శ్రీ డి టిన్‌గడి ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి జవాబుగా శ్రీ భగత్ పైప్రకటనచేశారు.

కడువుతత్యం విషయంలో యీ కమిషన్ మౌలిక సూత్రాలను మొత్తంగా పరిశీలించే స్వతంత్రసంస్థ కాకపోయినప్పటికీ, ఉద్యోగుల రాయబారాల వివరణలను, యథార్థాల ప్రాతిపదికపై నిష్పక్షిక సమర్పించడానికి ఎలాంటి నిర్బంధాలూ లేవని ఆయన అన్నారు

ఈ మౌలిక సూత్రాన్ని మరికొంత పరిశీలించవలసిన అవశ్యకత కూడా వుందని ఆయన అన్నారు

హైకోర్టు జడ్జీల పదవీ విరమణ బిల్లు

రాజ్యసభలో ఆమోదం

న్యూఢిల్లీ సెప్టెంబరు 29

హైకోర్టు న్యాయమూర్తులకు వాడు 62 సంవత్సరాల వయసు పరిమితికి చేరినప్పుడు పెన్షను చెల్లించేటందుకు ఉద్దేశించిన సవరణ బిల్లును రాజ్యసభ యీరోజు ఆమోదించింది

ఈ బిల్లు యిక రాష్ట్రపతి ఆమోదం పొందాల్సివుంది.

బర్మాలో చైనావారి త్రిశంకు స్వర్గం

లోక్‌సభలో శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ సెప్టెంబరు 28

బర్మాదేశంలో ఆ దేశ ప్రభుత్వం వ్యాపారాన్ని జాతీయం చేసిన కారణంగా బర్మాను విడిచి పోదలచిన చైనా జాతీయులు ఇప్పుడు ఎక్కడకు వెళ్ళాలో స్పష్టంగా తెలియని పరిస్థితి ఏర్పడిందని నేడు లోక్‌సభలో విదేశాంగ శాఖమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ విదేశాంగ వ్యవహారాలపై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ తెలియజేశారు

బర్మాలోవున్న చైనావారు చైనాకుగాకుండా పార్మోశాకు వెళ్ళాలని కోరుతున్నారని, బర్మా ప్రభుత్వానికి పార్మోశాతో దౌత్యసంబంధాలు లేవని, అకారణంగా చైనా వారిని పార్మోశాకు పంపించే ఏర్పాట్లు ఆ ప్రభుత్వం చేయలేదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు పార్మోశా ప్రభుత్వం కూడా వీరిరాకను అభిలషించడం లేదని అన్నారు

కేరళ కాంగ్రెస్ తిరుగుబాటుదార్లు స్వతంత్ర పార్టీవారా ?

శ్రీ కామరాజ్ వెల్లడి

తిరువనంతపురం సెప్టెంబరు 29

కేరళ కాంగ్రెస్ తిరుగుబాటుదార్లు కొంతమందిస్వతంత్రపార్టీవారులాగా కనిపిస్తున్నారనీ వారు సభలలో ఈ తిరుగుబాటు దారులలో ఒకరు వాపోటంగానే స్వతంత్రపార్టీతో జట్టు కట్టారని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

(త్రివేలో జరిగిన స్వతంత్రపార్టీ సమావేశానికి తిరుగుబాటు కాంగ్రెస్ వాది శ్రీ రామవర్మనన్ హాజరయ్యారనే వార్తను పురస్కరించుకొని ఆయన అవిధంగా అన్నారు)

కొంతమందిని పార్టీనుండి వంచించినంతమాత్రాన పార్టీ బలహీనపడదనికూడ అన్నారు

ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపి కేరళ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి వీరు బాహాటంగా కుట్రపన్నారని ఆయన అన్నారు

రాష్ట్రముఖ్యమంత్రి శంకర్‌పై తాము చేసిన ఆరోపణలను తాను కనీసం పరిశీలించనైనా లేదని తిరుగుబాటుదారులు చేసిన ఆరోపణలకు జవాబిస్తూ వారు ముఖ్యమంత్రిపై చేసిన ఆరోపణలలో ఒక దానిని కీ॥శే॥ నెహ్రూయే స్వయంగా పరిశీలించి నిరాధారమైన ఆరోపణ అని కనుగొన్నారని అన్నారు. మిగతా ఆరోపణలు పాతకాలపు మంజూరుచేసే విషయమని, వీటిలో ఐదు పక్షపాతం, కులతత్వంతో తీసుకున్నవని వీరుచేస్తున్న ఆరోపణలకు దాఖలా ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను ఈ నెల 20 వ తేదీన కేరళలో పర్యటిస్తానని అంతవరకూ ఓపిక పట్టమని వీరికి చెప్పనప్పటికీ ఏమకుండా ప్రతి పక్షాలు ప్రవేశ పెట్టిన అవిశ్వాసతీర్మానం అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వాన్ని పడగొట్టడానికి సభకు పేసుకొన్నారని అన్నారు.

విజయనగరం జూదరులపైన వ్యభిచార గృహంపైన 24-9-64 వ తేదీన డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ యు ఉమామహేశ్వరరావు, వారి సిబ్బంది దాడిచేసి 8 మంది వ్యభిచారులను, 9 మంది జూదరులను అరెస్టు చేశారు. జూదరులవద్ద వందరూపాయలు స్వాధీనంచేసుకున్నారు, వారిపైన కేసు విచారణలో వున్నది.

గుంటూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ

అక్టోబరు 3, 4 తేదీలలో మంగళగిరిలో

మంగళగిరి సెప్టెంబరు 30

గుంటూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ సప్తమ మహాసభ అక్టోబరు 3, 4 తేదీలలో మంగ